# UNIT-I (SEM-III)

(1) ఆర్థిక వృద్ధి, ఆర్థికాభివృద్ధి భావనలను వివరిస్తూ వాటి మధ్య తేడాలను వివరించండి!

(A) సాధారణంగా ఆర్థిక వృద్ధి, ఆర్థికాభివృద్ధి అనే పదాలను ఒకే అర్థంలో ఉపయోగిస్తూ ఉంటారు. కాని అర్థ శాస్త్రంలో వీటి మధ్య సుస్పష్టమైన వ్యత్యాసం ఉంటుంది. ఒక ఆర్థిక వ్యవస్థ యొక్క నిజ జాతీయోత్పత్తిలోని స్థిరత్వంతో కూడిన పెరుగుదలను "ఆర్థిక వృద్ధి" అంటారు.

నిజ జాతీయోత్పత్తిలోని పెరుగుదలతో పాటు ఆర్థిక వ్యవస్థలో వచ్చే సంస్థాగత సాంకేతిక మరియు ఆర్థిక పరమైన మార్పులన్నింటిని "కలిపి ఆర్థికాభివృద్ధి" అంటారు.

## ఆర్థిక వృద్ధి (Economic Growth) :-

దీర్ఘకాలంలో తలసరి వాస్తవ జాతీయ స్థూల ఉత్పత్తిలో వచ్చే పెరుగుదలను ఆర్థికవృద్ధి తెలియజేస్తుంది. అంటే ఇది స్థూల జాతీయోత్పత్తిలో ఏర్పడే పరిమాణాత్మక మార్పులను తెలియజేస్తుంది.

నిజజాతీయోత్పత్తి యొక్క పెరుగుదల రేటు జనాభా పెరుగుదల రేటు కంటే ఎక్కువగా ఉంటే ఆ ఆర్థిక వ్యవస్థలో ఆర్థిక వృద్ధి జరుగుతుందని చెప్పవచ్చు.

## ఆర్థికాభివృద్ధి (Economics Development) :-

ఆర్థికాభివృద్ధి అనేది ఆర్థిక వృద్ధి కంటే విస్తృతమైన భావన. ఒక దేశం యొక్క సామాజిక, ఆర్థిక నిర్మాణంలో వచ్చే, విప్లవాత్మకమైన మార్పులను ఆర్థికాభివృద్ధి తెలియజేస్తుంది. అనగా ఉత్పత్తి పెరుగుదలతో పాటు సంస్థాగత, సామాజిక, సాంకేతిక అభివృద్ధిని కూడా ఆర్థికా

- అభివృద్ధి తెలియజేస్తుంది. వ్యవసాయ పరిశ్రమలు, పర్యాటకం, రవాణా, సేవ
- దాని నీటి వనరుల, శక్తి వనరులు మొదలగు వాటి అభివృద్ధి మొత్తానికి ఆర్థికాభివృద్ధి అంటూ తెలియజేస్తుంది.

**ఆర్థికాభివృద్ధి - నిర్వచనాలు :-**

→ "దేశంలో దీర్ఘకాలంలో నిజ జాతీయాదాయంలో పెరుగుదల ఏర్పడే ప్రక్రియే ఆర్థికాభివృద్ధి" - G.M. మేయర్.

→ "స్తబ్ధతలో ఉన్న ఆర్థిక వ్యవస్థలో ప్రేరణ శక్తులను ప్రవేశపెట్టి ఒక సమతౌల్యం నుండి మరొక సమతౌల్యానికి ఆర్థిక వ్యవస్థ అనుకూలమయే ప్రక్రియ ఆర్థికాభివృద్ధి" - షుంపీటర్.

→ ఆర్థికాభివృద్ధి అనేది అంతులేని నిత్యం కొనసాగే ప్రక్రియ. కాబట్టి ఉత్పాదకతలోని నిరంతర పెరుగుదలను ఆర్థికాభివృద్ధి అంటారు - EE వె...

పై నిర్వచనాలను పరిశీలించినట్లయితే ఆర్థికాభివృద్ధి ప్రధాన లక్షణాలను ఈ క్రింది విధంగా వివరించవచ్చు.

1) ఆర్థికాభివృద్ధి అనేది ఒక గతిశీలమైన ప్రక్రియ
2) ఇది ఒక దీర్ఘకాలిక అంశం.
3) ఆర్థికాభివృద్ధిని నిజ తలసరి ఆదాయంలో పెరుగుదల ద్వారా తెలియ వచ్చు.
4) ఆర్థిక వృద్ధి మరియు నిర్మాణాత్మక మార్పులతో కూడినది ఆర్థికాభివృద్ధి.
5) ప్రజల జీవన ప్రమాణంలో పెరుగుదల అనేది ఆర్థికాభివృద్ధి యొక్క ముఖ్య లక్షణం.

**ఆర్థిక వృద్ధి, ఆర్థికాభివృద్ధి మధ్య భేదాలు :-**

ఆర్థికాభివృద్ధి, ఆర్థిక వృద్ధి మధ్య గల భేదాలను ఈ క్రింది విధంగా వివరించవచ్చు.

-> ఆర్థికాభివృద్ధి అభివృద్ధి చెందుతున్న దేశాలలో జరిగే అభివృద్ధి ప్రక్రియకు సంబంధించినది. కాగా ఆర్థికవృద్ధి అభివృద్ధి చెందిన దేశాలలో జరిగే అభివృద్ధి ప్రక్రియను వివరిస్తుంది.

-> ఆర్థికవృద్ధి కేవలం ఉత్పత్తిలో పెరుగుదలను మాత్రమే తెలియజేయగా ఆర్థికాభివృద్ధి ఉత్పత్తి పెరుగుదలతో పాటుగా & పెరుగుదలను సాధించుటకు తోడ్పడే సాంకేతిక పరమైన, వ్యవస్థాపరమైన మార్పులను కూడా వివరిస్తుంది.

-> ఆర్థిక వ్యవస్థ నిర్మాణంలో మార్పులు లేకుండా సంభవించే విస్తరణను ఆర్థిక వృద్ధి అని, ఆర్థిక వ్యవస్థ నిర్మాణంలో మార్పులను దోహదపడే చైతన్యవంతమైన నవకల్పనల ప్రక్రియను ఆర్థికాభివృద్ధి అంటారు.

-> ఆర్థిక అభివృద్ధి శక్తులను ప్రేరేపించుటకు వాటిని పరిరక్షించుటకు నియంత్రణకు మరియు వ్యవస్థీకరణ కర్తవ్యాలు కావలసినవి ఉన్నచో అది ఆర్థికాభివృద్ధి. ఇది అభివృద్ధి చెందుతున్న దానితరు అదే జరుగుతుంటుంది ఇటువంటి స్థితిని ఆర్థికవృద్ధి అంటారు.

-> వెనుకబడిన దేశాలలో నిరుపయోగంగా ఉన్న వనరుల అభివృద్ధిని ఆర్థికాభివృద్ధి గాను, అప్పటికే వనరులు ఉపయోగంలో ఉండే అభివృద్ధి చెందిన దేశాలు సాధించిన పెరుగుదలను ఆర్థిక వృద్ధి అంటారు.

-> ఒక వ్యక్తి యొక్క శారీరక పరిమాణంలో వచ్చే మార్పులను వృద్ధి గాను, శారీరక పెరుగుదలతో పాటు అతని వ్యక్తిత్వంలోనూ, మేధస్సు లోను వచ్చే మార్పులను ఆర్థికాభివృద్ధిలోను పోల్చవచ్చు.

-> ఆర్థికాభివృద్ధి క్రమంలో ఆర్థికవృద్ధి మరియు ఆర్థికాభివృద్ధి రెండు జరుగుతాయి. కాని ఆర్థికాభివృద్ధి ఒక దశకు చేరిన తర్వాత వ్యవస్థాపరమైన మార్పులకు ప్రాధాన్యత తగ్గిపోయి ఉత్పత్తి పెరుగుదలకు మాత్రమే ప్రాముఖ్యం ఉంటుంది.

**ముగింపు**:- ఆర్థికవృద్ధికి, ఆర్థికాభివృద్ధికి పైన పేర్కొన్న తేడాలు ఉన్నప్పటికీ, ఈ రెండు భావనలు కూడా ఒక పరిస్థితి నుండి మరొక పరిస్థితికి మార్పును సూచిస్తాయి. ఆర్థిక వృద్ధి లేకుండా ఆర్థికాభివృద్ధిని, ఆర్థికాభివృద్ధి లేకుండా ఆర్థిక వృద్ధిని ఊహించలేము. అభివృద్ధి చెందిన దేశాలలో నిర్మాణాత్మక మార్పులు అవసరం అవుతాయి. దీనివల్ల ఆర్థిక వ్యవస్థ చిరకాల స్థిరతను ఎదుర్కోవలసి వస్తుంది. కాబట్టి ఆర్థికాభివృద్ధి ఆర్థిక వృద్ధికి దారి తీయాలి.

ఆర్థర్ లూయిస్ వంటి ఆర్థికవేత్తలు ఆర్థికవృద్ధికి, ఆర్థికాభివృద్ధికి తేడాలు ఊహాపూరితమైనవి, అశాస్త్రీయమైనవి రెండింటికి పెద్దగా తేడా లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు.

(2) ఆర్థికాభివృద్ధి కొలమానాలు లేదా సూచికలు లేదా కొలిచే పద్ధతులను వివరించండి!

(A) వస్తు, సేవల ఉత్పత్తి పెరగడంతో పాటు, సామాజిక, వ్యవస్థాపూర్వక మరియు సాంకేతిక మార్పులతో కూడిన అభివృద్ధిని ఆర్థికాభివృద్ధిగా నిర్వచిస్తారు.

**ఆర్థికాభివృద్ధి కొలమానాలు** :-

1. **స్థూల జాతీయోత్పత్తి పెరుగుదల** :- సైమన్ కుజ్నెట్స్, కొలిన్ క్లార్క్, మెయర్ మొదలైన ఆర్థిక వేత్తలు దేశంలో వస్తు, సేవల ఉత్పత్తిలో దీర్ఘకాలిక పెరుగుదలను అభివృద్ధికి సూచికగా తీసుకోవాలని సూచించారు.

**పరిమితులు**:-

→ జాతీయోత్పత్తి అంచనాలలో లోపాలు.

→ జాతీయాదాయం పెరుగుదల జీవన ప్రమాణాన్ని ప్రతిబింబించకపోవచ్చు.

→ జాతీయాదాయం పెరిగినా, పేదరికం, నిరుద్యోగం వంటి సమస్యలు ఉండవచ్చు.

(2) **తలసరి ఆదాయం**:- ప్రొఫెసర్ మేయర్, బాల్డ్విన్ వంటి ఆర్థికవేత్తలు తలసరి ఆదాయ పెరుగుదలను అభివృద్ధికి సూచికగా కొందరు ఆర్థిక వేత్తలు సూచించారు.

**పరిమితులు**:-

-> ఆదాయ పంపిణీలో అసమానతలను చూపించదు.

-> తలసరి ఆదాయం పెరిగినంత మాత్రాన ప్రజలందరి జీవన ప్రమాణం పెరిగిందని చెప్పలేము. ఇది ఒక సగటు అంకె మాత్రమే.

-> వ్యవస్థలో నిర్మాణాత్మక మార్పులను చూపించదు.

(3) **శ్రామిక ఉత్పాదకత**:- శ్రామికుల తలసరి ఆదాయాన్ని, శ్రమ గంటకు వచ్చే సగటు వేతనాన్ని అభివృద్ధికి సూచికగా తీసుకోవాలని కొందరు సూచించారు. ఈ సూచిక దేశంలో సాంకేతిక మార్పులు, వ్యవస్థాపూర్వక మార్పులను చూపిస్తుందని వారి అభిప్రాయం.

(4) **తలసరి వినియోగం**:- ఆహారం వసతి మరియు కొలవదగిన వినియోగ వస్తువుల ఆధారంగా వ్యక్తి జీవన ప్రమాణ పెరుగుదలను సూచిస్తుంది కనుక దీనిని అభివృద్ధికి సూచికగా తీసుకోవచ్చని అభిప్రాయపడ్డారు.

**పరిమితులు**:-

ప్రజల అభిరుచులలో తేడాలుంటాయి కనుక ఏ వస్తువుల వినియోగం తీసుకోవాలనేది సమస్య!

5) **ఆర్థిక సంక్షేమ కొలమానం**:- విలియం. నార్దాస్ మరియు జేమ్స్. టోబిన్ లు ప్రతిపాదించారు. వీరు జాతీయోత్పత్తిని నికర ఆర్థిక సంక్షేమంగా సవరించి అభివృద్ధి చేశారు. "అసమానతలు తగ్గడం, పనిగంటలు తగ్గడం, సామాజిక సంక్షేమం, సామాజిక భద్రత, పర్యావరణ ప్రమాణాలు మొదలైనవి ఆర్థిక సంక్షేమాన్ని సూచిస్తాయని వీటిని అభివృద్ధికి సూచికగా తీసుకోవాలని వారి అభిప్రాయం.

6) **కనీస అవసరాల వ్యూహం**:- అంతర్జాతీయ శ్రామిక సంస్థ 6 రకాల అంశాలుగా దీనిని తయారు చేసింది. ఇది క్రింది విధంగా ఉంది.

| అవసరము | | సూచిక |
|---|---|---|
| 1) ఆరోగ్యము | — | జన్మించినప్పుడు జీవితకాలం |
| 2) విద్య | — | మొత్తం జనాభాలో ప్రాథమిక విద్య నమోదు శాతం |
| 3) ఆహారము. | — | |
| 4) నీటి సప్లై | : | తలసరి కేలరీల సప్లై |
| 5) పారిశుద్ధ్యం | → | శిశుమరణాలు, జనాభాలో నీటి వసతి ఉన్న శాతం |
| 6) గృహ వసతి | → | " పారిశుద్ధ్య " " వారు |

7) **భౌతిక జీవన ప్రమాణ సూచిక** (PQLI):- 1979 లో H.D. మోరిస్ దీనిని ప్రతిపాదించారు. దీనిలో మూడు అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు.

-> శిశు మరణాలు
-> సంవత్సర వయస్సులో జీవితకాల అంచనా
-> అక్షరాస్యత.

జీవితకాలం, అక్షరాస్యత పెరగడం మరియు శిశు మరణాలు తగ్గడాన్ని అభివృద్ధికి సూచికగా తీసుకోవాలి.

**పరిమితులు**:- ప్రాథమిక అవసరాలను మాత్రమే పరిగణించింది. పూర్తి సంక్షేమాన్ని సూచించదు.

8) **మానవ అభివృద్ధి సూచిక** (HDI):- మహబూబ్-ఉల్-హక్ మరియు అమర్త్యసేన్ ప్రతిపాదించిన భావన. వీరి ప్రకారం ప్రజల ఎంపికలను విస్తృతం చేయడంతో పాటు ప్రజాశ్రేయస్సును పెంపొందించటమే మానవ అభివృద్ధి.

ఈ సూచికలో మూడు అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. అవి

1) **జీవితకాలం**:- జన్మించిన వ్యక్తి అంచనా వేసే జీవితకాలాన్ని బట్టి లెక్కిస్తారు.

2) **విద్యాప్రాప్తి**:- వయోజన విద్య మరియు ప్రాథమిక ఉన్నత విద్యలో నమోదు నిష్పత్తిని బట్టి లెక్కిస్తారు.

8) మంచి జీవన ప్రమాణాలు – తలసరి స్థూల జాతీయోత్పత్తిని బట్టి తెలియజేస్తారు

United Nations Development Program ప్రతి సంవత్సరం ప్రపంచ దేశాల మానవ అభివృద్ధిని అంచనా వేస్తుంది.

2020 మానవ అభివృద్ధి అంచనా ప్రకారం 189 దేశాలలో భారత దేశం 0.645 విలువతో 131 వ స్థానంలో ఉంది.

9) గ్రీన్ ఇండెక్స్ :- ప్రపంచ బ్యాంకు అభివృద్ధి చేసిన భావన. మూడు అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు.

a) మానవ నిర్మితమైన ఆస్తులు :- యంత్రాలు, ఫ్యాక్టరీలు, భవనాలు మొదలైన [ఈయ] స్థాపనలు.

b) సహజ వనరులు :- భూమి, నీరు, ఖనిజాలు మొదలగునవి

c) మానవ వనరులు :- విద్య, నైపుణ్యాలు మొదలగునవి. వీటి పెరుగుదలను అభివృద్ధికి సూచికగా తీసుకోవచ్చు.

10) సుస్థిర అభివృద్ధి సూచిక :- ఆర్థికాభివృద్ధిలో ఆర్థిక, సామాజిక అంశాలతో పాటు పర్యావరణ అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని చెప్పే భావన. 1987 లో బ్రంట్ ల్యాండ్ కమీషన్ మొట్టమొదటిసారిగా ప్రస్తావించారు. భవిష్యత్ తరాల ప్రజలు తమ అవసరాలను తీర్చుకునే సామర్థ్యంతో రాజీ పడకుండా ప్రస్తుత తరం ప్రజలు తమ అభివృద్ధి అవసరాలను తీర్చుకోగలిగే అభివృద్ధిని సుస్థిర అభివృద్ధిగా నిర్వచించవచ్చు.

కాలంతో పాటు అభివృద్ధి సూచికలలో కూడా క్రమంగా మార్పు వచ్చింది. ఆదాయమును మాత్రమే అభివృద్ధికి సూచికగా భావిస్తూ వచ్చిన ఆర్థిక వేత్తలు క్రమంగా ఆదాయంతో పాటు మానవ అభివృద్ధిని ప్రత్యక్షంగా ప్రభావితం చేసే అనేక అంశాలను అభివృద్ధికి సూచికలుగా ప్రతిపాదిస్తున్నారు.

Q) మానవ అభివృద్ధి సూచిక అనగానేమి?

A) ప్రజల ఎంపికలు విస్తృతం. ఆదాయం మరియు ప్రజల జీవన ప్రమాణ స్థాయి పెరగడానికి విస్తరించడ్ని సమిష్టిగా మానవ అభివృద్ధిగా నిర్వచించారు.

-> మానవ అభివృద్ధి సూచిక రూపకర్తలు :- మహబూబ్-ఉల్-హక్ మరియు అమర్త్యసేన్.

-> 1990 సంవత్సరం నుండి ఈ సూచిక ఆధారంగా United Nations Development Programme ప్రపంచ దేశాల మానవ అభివృద్ధిని అంచనా వేసి ర్యాంకులను ఇస్తున్నది.

-> మానవ అభివృద్ధి సూచికను మూడు ప్రాథమిక అంశాల ఆధారంగా రూపొందించారు.

1) ఆరోగ్యకరమైన జీవనం :- దీనిని జనన సమయంలో అంచనా వేసిన జీవితకాలం ఆధారంగా కొలుస్తారు.

2) విద్యా ప్రాప్తి :- దీనిని వయోజనులలో ఉన్న అక్షరాస్యత రేటుతోను మరియు విద్యాభ్యాసంలో గడిపిన సగటు కాలం (Mean Years of schooling) తోను కొలుస్తారు.

3) మంచి జీవన ప్రమాణ స్థాయి :- దీనిని తలసరి ఆదాయం ఆధారంగా కొలుస్తారు. మానవ అభివృద్ధిని కొలుచుటకు ముందుగా పైన తెలిపిన మూడు అంశాలను అంచనా వేయాలి. దీని కొరకు ప్రతి అంశానికి గరిష్ఠ మరియు కనిష్ఠ విలువలను నిర్ణయించారు.

| సూచిక | గరిష్ఠ విలువ | కనిష్ఠ విలువ |
|---|---|---|
| 1) జననకాలపు వయస్సుతో జీవితకాలం | 85 | 25 |
| 2) వయోజన విద్య | 100 | 0 |
| 3) ప్రాథమిక విద్యలో నమోదుశాతం | 100 | 0 |
| 4) తలసరి ఆదాయం ($ P.P.P) | 40,000 | 100 |

ఈ క్రింది సూత్రం ప్రకారం ప్రతీ సూచికకు విలువను కనుగొని ఆ తరువాత సగటు విలువను బట్టి మానవ అభివృద్ధిని అంచనా వేస్తారు.

$$\text{Dimension Index} = \frac{\text{వాస్తవ విలువ} - \text{కనిష్ట విలువ}}{\text{గరిష్ట విలువ} - \text{కనిష్ట విలువ}}$$

→ HDI రిపోర్ట్-2020 ప్రకారం భారతదేశం 0.647 విలువతో 189 దేశాలకు గాను 131 వ స్థానంలో ఉంది. మొదటి స్థానంలో ఉన్న దేశం నార్వే."

(4) సుస్థిర అభివృద్ధి అంటే ఏమిటి? (Sustainable Development)

(A) 1987 లో బ్రుట్లాండ్ కమిషన్ సుస్థిర అభివృద్ధి క్రింది విధంగా నిర్వచించింది.

"భవిష్యత్ తరాల వారి అవసరాలు తీర్చుకోగల సామర్థ్యం పై మాత్రం తగ్గకుండా ప్రస్తుత తరాల వారు తమ అవసరాలను తీర్చుకోగల అభివృద్ధి"

సుస్థిర అభివృద్ధిలో ఆర్థిక, సామాజిక మరియు పర్యావరణ అంశాలు కలిసి ఉంటాయి.

ఆర్థిక అంశాలు:-

→ వస్తు సేవల ఉత్పత్తిని పెంచడం
→ దేశ ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చగలగాలి.
→ పేదరికాన్ని నిర్మూలించడం

సామాజిక అంశాలు:-

→ సంపద, వనరులు మరియు అవకాశాలలో సమానత్వాన్ని సాధించడం.
→ దేశంలో కనీస రక్షణ ప్రమాణాలు ఉండాలి.
→ మానవ హక్కులను పరిరక్షించాలి

పర్యావరణ అంశాలు:-


→ వనరుల వాడకం సుస్థిర విధంగా ఉండాలి.
→ కాలుష్యాన్ని నివారించగలగాలి
→ పర్యావరణ సమతుల్యాన్ని సాధించాలి.

## సుస్థిర అభివృద్ధికి పాటించవలసిన నియమాలు :- 

→ పర్యావరణ శక్తి మరల పునర్భవం ఉండేలా చూసుకోవాలి.
→ సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణ హితంగా ఉండేలా చూసుకోవాలి.
→ తిరిగి పొందలేని సహజ వనరులను - ప్రత్యామ్నాయాల ఉత్పత్తికి సమానంగా ఉపయోగించాలి
→ ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండాలి
→ ఆర్థికాభివృద్ధి కొలమానాలుగా జీవన ప్రమాణానికి అత్యంత ప్రాధాన్యత ఉండాలి
→ పరిశ్రమలు కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలి
→ RRR - Reduce - Reuse - Recycle విధానాన్ని అవలంబించాలి.

ప్రస్తుతం ప్రపంచ దేశాలన్నీ సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా అభివృద్ధి విధానాలను రూపొందించుకున్నారు. ఐక్యరాజ్యసమితి 2016 లో 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను నిర్ణయించి రాబోయే 15 సంవత్సరాలు (2016-2030) ప్రపంచదేశాలన్నీ ఈ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించుటకు కృషి చేయాలని పిలుపునిచ్చింది.

* మానవుడు, ప్రకృతి మరియు అభివృద్ధి ఈ మూడు అంశాలను ఐక్యం చేయడమే సుస్థిర అభివృద్ధి లక్ష్యము.




(5) సమ్మిళిత వృద్ధి అనగానేమి?

(A) స్వాతంత్ర్యానంతరం ఆర్థికాభివృద్ధి కొరకు ప్రణాళికా బద్ధంగా అనేక కార్యక్రమాలు అమలు చేయబడ్డాయి. తద్వారా ఆర్థికంగా భారత

4 పరిమాణాత్మకమైన వృద్ధి జరిగింది. వస్తు, సేవల ఉత్పత్తి పెరిగింది. జాతీయాదాయం తలసరి ఆదాయం పెరిగాయి ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న (Emerging nation) ఆర్థిక వ్యవస్థగా పిలువబడుతుంది. ప్రపంచంలో అత్యంత సంపన్నమైన మొదటి 5 దేశాలలో భారతదేశం స్థానాన్ని ఆక్రమించింది. కానీ దేశంలో ఇంకా 22% మంది పేదరికంలో ఉన్నారు. ఆదాయ అసమానతలు ఎక్కువగా ఉన్నాయి. నిరుద్యోగిత ఉంది. ఆర్థిక మరియు సామాజిక పరమైన అనేక రకాల వివక్షలు ఇంకా దేశంలో ఉన్నాయి.

జరిగిన అభివృద్ధిని ఒకసారి పునస్సమీక్షించాలని చేసినప్పుడు అభివృద్ధి ఫలితాలలో అసమానతలు గుర్తించబడినవి. అయినప్పటికీ అభివృద్ధి దీర్ఘకాలం కొనసాగదు అనే అభిప్రాయంలో ఆర్థిక మరియు సామాజిక వేత్తలు సమ్మిళిత వృద్ధి మరియు సుస్థిర అభివృద్ధి మొదలైన భావనలు బలపరుస్తున్నారు.

"అభివృద్ధిలో అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేసే ప్రక్రియను సమ్మిళిత వృద్ధిగా నిర్వచించవచ్చు."

United Nations Development Program ఇచ్చిన నిర్వచనం ప్రకారం

"The process and the outcome where all groups of people have participated in Growth and have benefited equitably from it"


మనదేశంలో ఆర్థిక ప్రణాళికల ఒక లక్ష్యంగా సామాజిక న్యాయాన్ని సాధించడానికి పెట్టుకోవడానికి సమ్మిళిత వృద్ధికి బీజం వేసినట్లుగా చెప్పవచ్చు. వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, రాష్ట్ర/ంగ పరమైన విధానాలు మొదలైనవాటికి ఇంతవరకు సమ్మిళిత వృద్ధి లక్ష్యంగా చేయబడినవే కానీ ఆర్థిక పరమైన అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా ఉండటం "Growth Benefits every one" అనుకోవడంలో వాటిపై పెద్దగా శ్రద్ధ కనబరచలేదు

అభివృద్ధి ఒక దశ దాటిన తరువాత ఆదాయ పంపిణీపై, అభివృద్ధి పంపిణీపై ప్రత్యేక దృష్టి పెట్టు పెట్టవలెననే అవసరాన్ని గుర్తించి సమ్మిళిత వృద్ధి ప్రధాన లక్ష్యంగా 11 వ పంచవర్ష ప్రణాళికను రూపొందించారు. 12 వ పంచవర్ష ప్రణాళికలో కూడా ఒక లక్ష్యంగా సమ్మిళిత వృద్ధి ఉంది.

మన దేశంలో సమ్మిళిత వృద్ధి అవసరాన్ని తెలియజేసే అంశాలు:

- → అల్ప వ్యవసాయ రంగ వృద్ధి.
- → తక్కువ నాణ్యత కలిగిన ఉద్యోగిత.
- → మానవ వనరుల అల్ప అభివృద్ధి.
- → అభివృద్ధిలో ప్రాంతీయ, సామాజిక, రంగ పరమైన వ్యత్యాసాలు.

సమ్మిళిత వృద్ధిలో ఇమిడి ఉన్న అంశాలు




(1) ఆర్థికాభివృద్ధి యొక్క మూడు ముఖ్యమైన విలువలు జీవనోపాధి, ఆత్మగౌరవం స్వేచ్ఛలను వివరించండి!

A: 50 మరియు 60 దశాబ్దాలలో అభివృద్ధి చెందుతున్న దేశాల వృద్ధి ఆరు ఆర్థికాభివృద్ధి గురించి పునరాలోచించేలా చేసింది. ఆర్థికాభివృద్ధి అనేది బహుముఖమైన ప్రక్రియ అనే సామాన్యీకరణగా, ఆర్థికాభివృద్ధి మరియు వృద్ధి పంపిణీలో చాలా మార్పులు ఇమిడి ఉంటాయని సూచిస్తుంది. ప్రధానంగా అభివృద్ధి అనేది ప్రజల జీవన ప్రమాణాలపైనా మరియు వారు అనుభవించే

స్వేచ్ఛాపూర్వక వృద్ధి సాధించాలని అభిప్రాయం బలపడింది. ఆదాయం సంపద అనేది అభివృద్ధిలో ఒక భాగంగా మాత్రమే ఉండాలని తెలుసుకున్నారు.

నోబెల్ బహుమతి పొందిన భారత ఆర్థిక వేత్త Dr. అమర్త్యసేన్ రచనలలో ఈ దృక్పథం ప్రతిపాదించబడింది. ఈ దృక్పథాన్ని Capabilities Approach గా పిలుస్తారు.

"According to Dr. Sen"

Economic growth cannot be sensibly tracked as an end itself. Development has to be more concerned with enhancing the lives we lead and the freedoms we enjoy.

Capabilities Approach ప్రకారం ఆర్థికాభివృద్ధి మదింపు చేసే విలువలు మూడు. అవి

(1) జీవనాధారం (sustenance) :- ఆహారం, గృహ వసతి, ఆరోగ్యం, భద్రత మొదలైన ప్రాథమిక అవసరాలను ప్రజలందరికీ అందుబాటులో ఉంచగలగాలి

2) ఆత్మగౌరవం (self-esteem) :- ప్రతి ఒక్కరూ - మతం, లింగం, సామాజిక వర్గం, సంపద మొదలైన వాటితో సంబంధం లేకుండా ఆత్మగౌరవంతో జీవించగలగాలి.

3) స్వేచ్ఛ (freedom) :- ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ప్రజలు తమ ఇష్టానుసారంగా ఎంపిక చేసుకునే స్వేచ్ఛ ఉండాలి ఎటువంటి దోపిడీకి గురికాకుండా ఉండాలి

దీనిని బట్టి అభివృద్ధి అంటే ఆదాయ పెరుగుదల మాత్రమే కాదని, ఆదాయంతో పాటు ప్రజలందరూ ఈ మూడు విలువలతో జీవించగలగడం అభివృద్ధికి సంకేతమని తెలుస్తుంది. వీటిని ఆధారంగా చేసుకొని అనేక అభివృద్ధి సూచికలు ప్రతిపాదించబడుతున్నాయి.

# MODULE - II

① అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల లక్షణాలను తెలపండి?

Ⓐ అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చినప్పుడు తక్కువ తలసరి స్థూల జాతీయోత్పత్తి కలిగిన దేశాలను అభివృద్ధి చెందుతున్న దేశాలుగా చెప్పవచ్చు. ప్రపంచ బ్యాంకు వర్గీకరణ ప్రకారం ప్రస్తుతం 4,035 డాలర్ల కంటే తక్కువ తలసరి ఆదాయం గల దేశాలను అభివృద్ధి చెందుతున్న దేశాలుగా చెప్పవచ్చు. అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చినప్పుడు అభివృద్ధి చెందుతున్న దేశాలు కొన్ని ప్రత్యేక లక్షణాలు కలిగి ఉంటాయి. అవి.

1) <u>తక్కువ తలసరి ఆదాయం</u>:- అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే అభివృద్ధి చెందుతున్న దేశాలు తక్కువ తలసరి ఆదాయాన్ని కలిగి ఉంటాయి. జాతీయాదాయం తక్కువగా ఉండడంతో పాటు జనాభా ఎక్కువగా ఉండటం దీనికి కారణంగా చెప్పవచ్చు.

<u>ఉదా</u>:- అమెరికా దేశ తలసరి ఆదాయం $ 65,190 కాగా భారతదేశ తలసరి ఆదాయం $ 1900.

(2) <u>ప్రాథమిక రంగ ప్రాధాన్యత</u>:- అభివృద్ధి చెందుతున్న దేశాలలో పారిశ్రామిక, సేవా రంగాల కంటే ప్రాథమిక రంగం ప్రాధాన్యతను కలిగి ఉంటుంది. ఉపాధిని కల్పించడంలోనే కాక, జాతీయాదాయానికి వాటాను సమకూర్చడంలోను ప్రాథమిక రంగానికి ప్రాధాన్యత ఉంటుంది.

ఉదా:- అమెరికాలో ప్రాథమిక రంగం 2% శ్రామిక జనాభాకు ఉపాధిని కల్పిస్తుంటే భారతదేశంలో 49% శ్రామిక జనాభా ప్రాథమిక రంగంపై ఆధారపడి ఉన్నారు.

3) <u>జనాభా వత్తిడి</u>:- అధిక జనాభాను కలిగి ఉండటం అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల మరొక లక్షణం.

4) నిరుద్యోగిత మరియు అల్ప ఉద్యోగిత :- అభివృద్ధి చెందిన దేశాలలో నిరుద్యోగిత సార్థక డిమాండ్ కొరత వలన ఏర్పడితే అభివృద్ధి చెందుతున్న దేశాలలో వ్యవస్థా పూర్వక నిరుద్యోగిత ఉంటుంది. అభివృద్ధి రేటు తక్కువగా ఉండడం దీనికి కారణం. పెరుగుతున్న శ్రామికులకు తగినట్లుగా ఉత్పత్తి కార్యకలాపాల స్థాయి ఉండదు. అంతే గాక ప్రచ్ఛన్న నిరుద్యోగిత ఉంటుంది.

5) ద్వంద్వ ఆర్థిక వ్యవస్థ :- అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆర్థిక వ్యవస్థలు సంఘటిత, అసంఘటిత రంగాలుగా విభజింపబడి ఉంటాయి. అభివృద్ధి చెందిన నూతన ఉత్పత్తి **పద్ధతులు, సాంకేతిక** పరిజ్ఞానం వాడే విభాగం మరియు పురాతన పద్ధతులను వాడే విభాగం పక్క పక్కనే ఉంటాయి. ఉదా:- బ్యాంకులు - వడ్డీవ్యాపారులు రెండూ వ్యవస్థలో భాగంగా ఉంటాయి. ఈ రకమైన ద్వంద్వాత్మకం ఆర్థిక వ్యవస్థలోని ప్రతి రంగంలో కనిపిస్తుంది.

6) అల్ప మూలధన సంచయనం :- మూలధన సంచయనం తక్కువగా ఉండటం అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల ముఖ్య లక్షణం. అల్ప మూలధన సంచయనం రెండు రకాలుగా తెలుస్తుంది. → తలసరి మూలధన లభ్యత.
→ మూలధన సంచయన రేటు.

7) సాంకేతిక పరిజ్ఞాన స్థాయి :- సాంకేతిక ప్రగతి అన్ని రంగాలకు విస్తరించకుండా కొన్ని రంగాలకు మాత్రమే పరిమితమై ఉంటుంది. మూలధనం కొరత, నిరక్షరాస్యత, నైపుణ్యం కలిగిన శ్రామికులు లభించకపోవడం మొదలైనవి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుటలో అడ్డంకులుగా ఉన్నాయి.

8) ఆదాయ సంపద పంపిణీలో అసమానతలు :- అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఎక్కువ సంపద, తక్కువ మంది మధ్య. తక్కువ సంపద ఎక్కువ మంది ప్రజల మధ్య పంపిణీ అవుతుంది. ఉదా:- భారతదేశంలో మొదటి ఒక శాతం ధనవంతుల సంపద 58% - దేశ సంపదలో సమానంగా ఉన్నట్లు అంచనాలు తెలుపుతున్నాయి.

9) తక్కువ నాణ్యత కలిగిన మానవ వనరులు :- విద్య, వైద్య సదుపాయాల కొరత కారణంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో మానవ వనరుల నాణ్యత

తక్కువగా ఉంటుంది. వ్యవసాయ పంటలలో స్థాయికి తగిన పెట్టుబడి లేకపోవడం వలన ఉత్పాదకత తక్కువగా ఉంటుంది.

(c) <u>తక్కువ జీవన ప్రమాణ స్థాయి</u> :- పేదరికం కారణంగా అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రజల జీవన ప్రమాణాలు తక్కువగా ఉంటాయి. శిశు మరణాలు, ప్రసూతి మరణాలు, పోషకాహార లోపం, నిరక్షరాస్యత మొదలైనవి తక్కువ జీవన ప్రమాణాలను సూచిస్తున్నాయి.

వీటితో పాటు ఉత్పాదక వనరుల కొరత, సహజ వనరుల అల్ప వినియోగం, వ్యవస్థాపనా సౌకర్యాల కొరత మొదలైనవి అభివృద్ధి చెందుతున్న దేశాల లక్షణాలుగా చెప్పవచ్చు.

(2) ప్రపంచ బ్యాంకు మరియు అంతర్జాతీయ ద్రవ్యనిధి చేసిన ప్రపంచ దేశాల వర్గీకరణ తెలపండి.

(A) అభివృద్ధిని నిర్ణయించుటలో కష్టాలు. ఒక దేశాన్ని అభివృద్ధి చెందిందా లేదా అనేది అంచనా వేయడానికి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. ఇటువంటప్పుడు విభజన దేశ ఆర్థిక, సామాజిక స్థితిని అర్థం చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. ప్రపంచ దేశాలను అభివృద్ధి చెందిన దేశాలు మరియు అభివృద్ధి చెందుతూ ఉన్న దేశాలు అని విభజించడం చాలా సాధారణంగా కనిపిస్తుంది.

* ప్రపంచ బ్యాంకు తలసరి స్థూల జాతీయోత్పత్తి (in PPP $) ఆధారంగా ప్రపంచ దేశాలను నాలుగు తరగతులుగా విభజించింది.

1) తక్కువ ఆదాయం కలిగిన దేశాలు – $ 1,025 (or) అంతకంటే తక్కువ తలసరి ఆదాయం కలిగిన దేశాలు
2) దిగువ మధ్య ఆదాయం కలిగిన దేశాలు – $ 1,026 to $ 4,035 మధ్య తలసరి ఆదాయం కలిగిన దేశాలు.
3) ఎగువ మధ్య ఆదాయం కలిగిన దేశాలు – $ 4,036 to $ 12,475 మధ్య తలసరి ఆదాయం కలిగిన దేశాలు.

17 4) అధిక ఆదాయం కలిగిన దేశాలు — $ 12,476 (లేదా) అంతకు మించి తలసరి ఆదాయం కలిగిన దేశాలు.

తక్కువ ఆదాయం మరియు దిగువ మధ్య ఆదాయం కలిగిన దేశాలను అభివృద్ధి చెందుతున్న దేశాలుగాను, ఎగువ మధ్య ఆదాయం మరియు అధిక ఆదాయం కలిగిన దేశాలను అభివృద్ధి చెందిన దేశాలుగా చెప్పడం జరుగుతుంది. భారతదేశం 1900 డాలర్ల తలసరి ఆదాయంతో దిగువ మధ్య ఆదాయం కలిగి అభివృద్ధి చెందుతున్న దేశంగా పేర్కొనబడుతున్నది.

★ అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF) వర్గీకరణ కూడా మూడు అంశాలను ఆధారంగా ~~దేశాలుగా పేర్కొనబడుతుంది.~~ అనుసరిస్తుంది.

(1) తలసరి ఆదాయ స్థాయి
(2) ఎగుమతులలో వైవిధ్యం
(3) ప్రపంచ విత్త వ్యవస్థలో అనుసంధాన రేటు

} ప్రతి దేశానికి ఈ మూడు అంశాల సగటు విలువను బట్టి వర్గీకరించడం జరుగుతుంది.

ఈ మూడు అంశాల ఆధారంగా IMF ప్రపంచ దేశాలను రెండు రకాలుగా వర్గీకరించింది.

(1) ఆధునిక దేశాలు. (2) ఎమర్జింగ్ & అభివృద్ధి చెందుతున్న దేశాలు.

అభివృద్ధి చెందుతున్న దేశాలను తిరిగి రెండు ఉపతరగతులుగా విభజించింది.

(1) తక్కువ ఆదాయం కలిగిన అభివృద్ధి చెందుతున్న దేశాలు.
(2) ఎమర్జింగ్ మరియు ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలు

ఈ వర్గీకరణ ప్రకారం 39 దేశాలు ఆధునిక దేశాలు గాను, 155 దేశాలు ఎమర్జింగ్ మరియు అభివృద్ధి చెందుతున్న దేశాలుగా ఉన్నాయి.

③ ఆధునిక ఆర్థిక వృద్ధి అంటే ఏమిటి? సైమన్ కుజ్నెట్స్ తెలిపిన ఆధునిక ఆర్థిక వృద్ధి లక్షణాలు ఏమిటి?

A) దేశ ప్రజలకు వైవిధ్యమైన వస్తు, సేవలను సప్లై చేయగల సామర్థ్యంలో పెరుగుదల దీర్ఘకాలం కొనసాగడాన్ని ఆర్థిక వృద్ధిగా నిర్వచించవచ్చు.

1971 వ సంవత్సరంలో ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని పొందిన అమెరికా ఆర్థిక వేత్త సైమన్ కుజ్నెట్స్ ఆధునిక ఆర్థిక వృద్ధిలో ఆరు ప్రత్యేక లక్షణాలు ఉంటాయని తెలియజేశారు. అవి

(1) తలసరి ఆదాయం మరియు జనాభాలో అధిక వృద్ధి రేట్లు:- అభివృద్ధి చెందిన దేశాలన్నీ తలసరి ఆదాయం మరియు జనాభాలో అధిక పెరుగుదలను కనబరిచాయి. 1770 నుండి పాశ్చాత్య తలసరి జాతీయోత్పత్తి 10 రెట్లు, జనాభా 4 నుండి 5 రెట్లు, జాతీయోత్పత్తి 40 నుండి 50 రెట్లు పెరిగింది.

(2) ఉత్పత్తి కారకాల ఉత్పాదకతలో అధిక పెరుగుదల రేటు:- ఉత్పత్తిలో ఉపయోగించే అన్ని ఉత్పత్తి కారకాల ఉత్పాదకత పెరిగింది. అభివృద్ధి చెందిన దేశాల తలసరి జాతీయోత్పత్తి పెరుగుదలలో 50 నుండి 70% కి ఉత్పాదకత పెరగడం వలనే పెరిగిందని కుజ్నెట్స్ పేర్కొన్నారు. ఉత్పాదకత పెరుగుదలకు కారణం సాంకేతిక ప్రగతి.

(3) వ్యవస్థాపూర్వక పరివర్తన లేదా నిర్మాణాత్మక పరివర్తన:- వ్యవసాయ రంగం నుండి ఆర్థిక వ్యవస్థలు పారిశ్రామిక, సేవా రంగాలకు మారడం, పరిశ్రమల తరహాలో మార్పు- కుటుంబ పరిశ్రమలు లేదా సూక్ష్మ పరిశ్రమల నుండి బహుళ జాతి సంస్థలకు మారడం, శ్రామిక జనాభా వాటా వ్యవసాయేతర రంగాలలో పెరగడం- ఉదాహరణకు అమెరికాలో 1870 లో 53% శ్రామిక జనాభా వ్యవసాయ రంగంలో ఆధారపడితే ప్రస్తుతం 2% మాత్రమే వ్యవసాయ రంగంలో ఉన్నారు.

19 4) సామాజిక మరియు భావాలలో పరివర్తన :- ప్రజల ఆలోచనలు, భావాలు, సంస్థలు మొదలైనవన్నీ దేశ ఆర్థిక వ్యవస్థలో భాగంగా ఉంటాయి. మయింట్ అనే ఆర్థికవేత్త చెప్పినట్లుగా వేగవంతం, ప్రజాస్వా సామాజిక మరియు ఆర్థిక సమానత్వం మొదలైనవి. ప్రజల దృక్పథంలో మార్పును తీసుకు వస్తాయి. అభివృద్ధి చెందిన దేశాలలో ఈ రకమైన పరివర్తన స్పష్టంగా కనిపిస్తుంది.

(5) అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలకు చేరువ కావడం :- రవాణా మరియు సమాచార రంగాల అభివృద్ధిలో ప్రాథమిక ఉత్పత్తులు, ముడి పదార్థాలు, తక్కువ వేతనానికి లభించే శ్రామికులు, ఉత్పత్తి చేసిన వస్తువులకు మంచి మార్కెట్ కోసం ఇతర దేశాలకు చేరువ కావడం జరుగుతుంది.

(6) ఆర్థిక వృద్ధి పరిమిత విస్తరణ :- భౌతికంగా ఆదాయం పెరుగుదలలో అధిక వృద్ధి కనిపిస్తున్నా వృద్ధి ప్రతిఫలాలు మాత్రం కొద్ది మందికే అందుతున్నాయి. ఆధునిక ఆర్థిక వృద్ధి ప్రతిఫలాలు ప్రపంచ జనాభాలో 1/3 వ వంతు జనాభాకే. అందుబాటులో ఉన్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. అభివృద్ధి చెందిన మరియు అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య ఉన్న అధికార పరమైన సంబంధాలు ధనవంతులకు - పేదవారికి మధ్య వ్యత్యాసాలను మరింత పెంచుతున్నాయని కుజ్‌నెట్స్ అభిప్రాయపడ్డారు.

④ ఆర్థికాభివృద్ధి నిరోధకాలను తెలపండి!


Ⓐ అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆర్థికాభివృద్ధిని ఆటంకపరిచే కారకాలను అభివృద్ధి నిరోధకాలు అంటారు. అవి

1) మార్కెట్ అసంపూర్ణతలు :- అభివృద్ధి చెందుతున్న దేశాలలో సంపూర్ణ పోటీ లక్షణాలు తక్కువగా ఉంటాయి. ఉత్పత్తి కారకాలకు గమనశీలత లోపించడం, మార్కెట్ పరిజ్ఞానం పూర్తిగా లేకపోవడం, ప్రాథమిక ప్రత్యేకీకరణ తక్కువగా ఉండటం, ధర వివక్షత మొదలైన అసంపూర్ణతలు ఉంటాయి. ఆర్థిక వ్యవస్థలో

మార్కెట్ కీలకమైన భాగము. కనుక మార్కెట్ అసంపూర్ణతలు ఆర్థికాభివృద్ధికి ఆటంకంగా ఉంటాయి.


2) **పేదరిక విషవలయాలు:-** పేదరికం కారణమా? లేక ఫలితమా? అనేది చాలా క్లిష్టమైన ప్రశ్న. ఈ పేదరికానికి కారణాలు కూడా ఒక దానితో ఒకటి సంబంధాన్ని కలిగి ఒక దేశాన్ని పేదరికంలో ఉంచుతాయి. పేదరిక విషవలయాలు రెండు రకాలుగా ఉంటాయి. పేదరిక విషవలయాలు అనే భావనను రాగ్నార్ నర్క్స్ అనే ఆర్థికవేత్త ప్రతిపాదించారు.

**సప్లై వైపు:-**




తక్కువ ఆదాయం నుండి ప్రారంభమైన వలయం మొదటి పరిస్థితి తక్కువ ఆదాయం సంభవిస్తూ విష వలయంలా చేరుకొని ఉంటాయి

**డిమాండ్ వైపు విషవలయాలు:-**




ఈ విధంగా దేనికి ఏది కారణం, ఏది ఫలితం అనేది కష్టంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఈ విషవలయాల కారణంగా ఆర్థికాభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందని నర్క్స్ తెలియజేశారు.

(3) మూలధనం పెరుగుదల రేటు తక్కువగా ఉండటం :- అల్పాభివృద్ధికి ఒక ప్రధాన నిరోధం మూలధనం కొరత. దీనికి కారణం పేదరిక విషవలయం, మార్కెట్ విస్తరణ తక్కువగా ఉండటం, పెట్టుబడుల కొరత, అవస్థాపన కొరత, ఉద్యమదారుల కొరత మొదలైనవి.

(4) వ్యవసాయ రంగ నిరోధకము :- అభివృద్ధి చెందుతున్న దేశాలలో వ్యవసాయ రంగ ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుంది. ఉపాధి కల్పనలో వ్యవసాయ రంగం ముందుంటుంది. అయితే వ్యవసాయ రంగంలో ఆధునిక ఉత్పాదకాల కొరత, మార్కెట్ అసంపూర్ణతలు, వాతావరణ పరిస్థితులు మొదలైన కారణాల వలన ఉత్పాదకత తక్కువగా ఉంటుంది. విక్రయం కాగల మిగులు తక్కువగా ఉండి వ్యవసాయం జీవనాధారంగా ఉంటుంది. ఆర్థిక వ్యవస్థ అవసరాలకు తగినట్లుగా వ్యవసాయ రంగం అభివృద్ధి చెందదు. ఇది ఆర్థికాభివృద్ధికి ఆటంకంగా ఉంటుంది.

(5) మానవ వనరులు :- నాణ్యత తక్కువ కలిగిన మానవ వనరులు ఆర్థికాభివృద్ధికి ముఖ్య నిరోధకం. విద్య, సాంకేతిక నైపుణ్యం కలిగిన మానవ వనరులు కొరతగా ఉంటారు. మానవ వనరులు నాణ్యత తక్కువగా ఉంటే ఉత్పాదకత తక్కువగా ఉంటుంది. ఉత్పత్తి నాణ్యత తక్కువగా ఉంటుంది ఉత్పత్తి వ్యయాలు ఎక్కువగా ఉంటాయి.

(6) విదేశీ వ్యాపారం :- ప్రస్తుతం ఏ దేశము ఆర్థికంగా స్వయం సంపూర్ణం కాలేదు. కనుక ప్రతి దేశము తన మిగులు వస్తువులను ఎగుమతి చేసి, కొరతగా ఉన్నవాటిని దిగుమతి చేసుకుంటాయి. అయితే అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎగుమతి చేసే వస్తువులు ఎక్కువగా ప్రాథమిక రంగానికి చెందినవి. దిగుమతులు పారిశ్రామిక వస్తువులు, మూలధన వస్తువులు, సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించినవి ఉంటాయి. విదేశీ వ్యాపార నిబంధనలు ప్రతికూలంగా ఉంటాయి. ఈ కారణంగా విదేశీ వ్యాపార చెల్లింపులలో లోటు ఏర్పడి ఋణ అవసరం పెరుగుతుంది. ఈ ఋణాలు, ఋణాలపై వడ్డీ చెల్లింపుల ఆర్థిక వ్యవస్థపై భారాన్ని మోపుతాయి.

(7) ప్రదర్శనా ప్రభావం:- ఈ భావనను డ్యూసెన్ బెరీ అనే ఆర్థికవేత్త ప్రతిపాదించారు. అభివృద్ధి చెందిన దేశాల వినియోగపు అలవాట్లను వెనుకబడిన దేశాలు అనుకరించడాన్ని అంతర్జాతీయ ప్రదర్శనా ప్రభావంగా చెప్పారు. దీని వలన దిగుమతులు పెరుగుతాయని, ఉత్పత్తిలో నవకల్పనలు పెరుగుతాయని తద్వారా ఆర్థికాభివృద్ధి జరుగుతుందని కొందరు ఆర్థికవేత్తలు అభిప్రాయపడ్డారు. కానీ ప్రదర్శనా ప్రభావం వలన వినియోగ వ్యయం పెరుగుతుందని దీని వలన పొదుపు తగ్గి, మూలధన సంచయనం తగ్గుతుందని ఇది ఆర్థికాభివృద్ధికి ఆటంకమని రాగ్నార్ నర్క్స్ అభిప్రాయపడ్డారు. దీనివలన అనుకూల మరియు ప్రతికూల ఫలితాలు రెండూ ఉన్నాయి. కానీ ఆర్థికాభివృద్ధి కాలంలో దీనిని పరిమితం చేయకపోతే అనవసర వినియోగం పెరిగి. పొదుపు, మూలధనం తగ్గే అవకాశముంది

పైన వివరించిన నిరోధకాల వలన అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ వనరులను పూర్తిగా గరిష్ట ఉత్పత్తిని సాధించలేకపోతున్నాయి. ఈ నిరోధకాలన్నీ అన్ని దేశాలకి సమాన ప్రాధాన్యతను కలిగి ఉండవు. ప్రతిదేశం ఏ నిరోధకాలు ముఖ్యమైనవో నిర్ణయించుకుని వాటికి అనుగుణమైన ఆర్థికాభివృద్ధి విధానాలను అవలంబించవలసి ఉంటుంది.

(5) ఆర్థికాభివృద్ధిని నిర్ణయించే ఆర్థిక మరియు ఆర్థికేతర అంశాలను తెలపండి?

(A) ఆర్థికాభివృద్ధి అనేది దీర్ఘకాలిక ప్రక్రియ. అనేక ఆర్థిక మరియు ఆర్థికేతర అంశాలపై ఆధారపడి ఉంటుంది.

ఆర్థిక అంశాలు

(1) సహజ వనరులు:- సహజ వనరులు సమృద్ధిగా ఉంటే ఆర్థికాభివృద్ధి త్వరగా జరుగుతుంది. అయితే వనరులు పుష్కలంగా ఉండటమే కాదు వాటిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలను. సహజ వనరుల గురించి సంపూర్ణ సమాచారం ఉండటం, వాటిని వెలికి తీయగల సామర్థ్యం, సాంకేతిక ప్రగతి మొదలైనవి ఉన్నప్పుడు సహజ వనరులను ఆర్థిక వ్యవస్థకు ఉపయోగించుకోవచ్చు.

23 (2) మూలధనం :- ఆర్థికాభివృద్ధిలో మూలధనం కీలకమైనది. ఆర్థికాభివృద్ధి సంబంధించిన ఇతర అన్ని అంశముల అభివృద్ధికి మూలధన సంచయం కీలక మైనదని united nations పేర్కొన్నది. వెనుకబడిన దేశాలు పేదరిక విషవలయాలను ఛేదించడానికి మూలధన సంచయనం అత్యవసరమని నర్క్స్ అభిప్రాయం

(3) మూలధన ఉత్పత్తి – నిష్పత్తి :- ఒక యూనిట్ మూలధన పెట్టుబడికి లభించే ఉత్పత్తిని మూలధన-ఉత్పత్తి-నిష్పత్తి అంటారు. మూలధన-ఉత్పత్తి-నిష్పత్తిని తగ్గించుకోవడం మూలధన సంచయనాన్ని పెంచుకోవడం ఎంత ముఖ్యమో, ఆర్థికాభివృద్ధికి మూలధన-ఉత్పత్తి-నిష్పత్తిని తగ్గించుకోవడం అంత ముఖ్యము. అంటే తక్కువ మూలధనంతో ఎక్కువ ఉత్పత్తిని సాధించగలగాలి. మూలధన-ఉత్పత్తి-నిష్పత్తి ఆర్థిక వ్యవస్థ సమర్థతకు సూచిక.

4) సాంకేతికాభివృద్ధి :- నూతన వస్తువులను కనుగొనడం, వాటిని ఉత్పత్తి చేయడం లేదా వస్తువుల నాణ్యతలో మార్పు తేవడం, నూతన యంత్ర పరికరాల వాడకం, ఉత్పత్తి కారకాల అనుపాతాలలో మార్పులు తేవడం, మొదలైనవి సాంకేతిక ప్రగతిగా చెప్పవచ్చు. సాంకేతిక ప్రగతి వలన ఉత్పత్తి ఫలంలో మార్పు వస్తుంది. ఉత్పాదకతను పెంచుతుంది. అభివృద్ధి చెందుతున్న దేశాలు అభివృద్ధి ప్రారంభ దశలో సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకున్నా క్రమేణా పరిశోధన, అభివృద్ధికి ప్రాధాన్యమిచ్చి సాంకేతికంగా అభివృద్ధి చెందవచ్చు.

(5) ఉద్యమిత్వము :- ఉత్పత్తి కారకాలను సమీకరించి అభిలషణీయ పరిమాణంలో ఉత్పత్తి సాధించాలంటే సమర్థవంతమైన, నష్టభయాన్ని ఎదుర్కొనగలిగిన, నవకల్పనలను ప్రవేశపెట్టగల ఉద్యమదారులు ఉండవలెను. వెనుకబడిన దేశాలలో ఇటువంటి ఉద్యమదారులు కొరతగా ఉంటారు. ఉద్యమదారులను ప్రోత్సహించుటకు అభివృద్ధి చెందుతున్న దేశాలు తగిన వాతావరణమును కల్పించాలి. కీలక రంగాలలో ప్రభుత్వం కూడా ఉద్యమదారునిగా ప్రవేశించవలసి ఉంటుంది.

(6) **ఉత్పత్తి తరహా- శ్రమ విభజన** :- భారీ ఉత్పత్తి అనేక అంతర్గత మరియు బాహ్యగత లాభాలను ఇస్తుంది. శ్రమ విభజనను, ప్రత్యేకీకరణకు అవకాశాన్ని కల్పిస్తుంది. దీనివల్లన ఉత్పత్తి వ్యయం తగ్గుతుంది ఉత్పాదకత పెరుగుతుంది. అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ మార్కెటును విస్తరించుకుని, భారీ ఉత్పత్తి అవకాశాలను పొందగలిగితే ఆర్థికాభివృద్ధి వేగవంతమవుతుంది.

(7) **సాంకేతికపరమైన మార్పులు** :- ఆర్థిక వ్యవస్థను ఆధునికంగా మార్చే సాంకేతిక మార్పులు ఆర్థికాభివృద్ధిని వేగంగా జరిగేలా చేస్తాయి.

(8) **విదేశీ వ్యాపారం మరియు విదేశీ మూలధనం** :- విదేశీ వ్యాపారం వల్ల మార్కెట్ విస్తరణ జరుగుతుంది. తద్వారా ఉత్పత్తి - ఉద్యోగిత - ఉపాధి - వినియోగం - పొదుపు మొదలైనవి పెరుగుతాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో మూలధన కొరత సమస్యగా ఉంటుంది. కావున విదేశీ మూలధనం ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేస్తుంది.

(9) **మానవ మూలధనం** :- మానవ వనరులు ఒక ముఖ్యమైన ఉత్పత్తి కారకము. దేశంలో మానవ వనరులు శారీరక, మానసిక సామర్థ్యాలను కలిగి ఉన్నప్పుడు వారు ఆర్థికాభివృద్ధికి తోడ్పడతారు. మానవ వనరులకు ఉన్న ప్రత్యేకత ఏమిటంటే ఉత్పత్తికి తోడ్పడటంలోనే కాదు మానవ డిమాండును పెంచేది కూడా వారే.

**ఆర్థికేతర అంశాలు** :-

(1) **ప్రభుత్వ పాత్ర** :- ఆర్థికాభివృద్ధిని సాధించడంలో ముఖ్యంగా వెనుకబడిన దేశాలలో ప్రభుత్వ జోక్యం అవసరం. ప్రపంచంలో ఏ దేశం ప్రభుత్వ కృషి, మద్దతు లేకుండా అభివృద్ధి చెందలేదు. ప్రభుత్వం సరైన విధానాలతో వ్యవస్థను నడిపించగల్గినప్పుడు అభివృద్ధి పెరుగుతుంది.

2) <u>సాంఘిక</u> <u>వ్యవస్థ</u> :- దేశ ప్రజల సాంప్రదాయాలు, ఆచారాలు మతం మొదలైనవి ఆర్థికాభివృద్ధిని ప్రభావితం చేస్తాయి. ప్రజలు శాస్త్రీయంగా అభివృద్ధి చెందాలి శాస్త్రీయతను పెంపొందించుకోవాలి. సాంఘిక వెనుకబాటుతనం అభివృద్ధిని నిరోధిస్తుంది. ప్రజలు సాధించాలనే తపన ఎక్కువగా ఉంటే ఆర్థికాభివృద్ధి వేగంగా జరుగుతుందని <u>డేవిడ్</u>. <u>మెక్ క్లెల్లాండ్</u> తన గ్రంథం The Achieving Society లో పేర్కొన్నారు

3) <u>రాజకీయ</u> <u>మరియు</u> <u>పరిపాలనా</u> <u>అంశాలు</u> :- రాజకీయ సుస్థిరత, పరిపాలనా సామర్థ్యం కూడా ఆర్థికాభివృద్ధిని నిర్ణయిస్తాయి.

ఈ విధంగా ఆర్థికాభివృద్ధి ఏ ఒక్క కారణము వలనా సాధించబడేది కాదు. అనేక ఆర్థిక, సాంఘిక, రాజకీయ మరియు సాంస్కృతిక కారకాముల ఫలితమే ఆర్థికాభివృద్ధి.

——— o ———

Module-III

① ఆడమ్ స్మిత్ వృద్ధి సిద్ధాంతాన్ని విమర్శనాత్మకంగా వివరించండి

(A) ఆర్థిక అంశాల అధ్యయనానికి పునాది వేసిన ఆర్థికవేత్త ఆడమ్‌స్మిత్. ఈయనను సంప్రదాయ ఆర్థిక వేత్తలలో ప్రథముడుగానూ, అర్థశాస్త్ర పితామహుడిగానూ వర్ణిస్తారు.

ఈయన 1776 లో రచించిన "An enquiry into the nature and causes of wealth of nations". ఆర్థిక శాస్త్రానికి సంబంధించిన ప్రధానమైన గ్రంథం."

ఈ గ్రంథంలో ఆడమ్‌స్మిత్ తెలిపిన ఆర్థికాభివృద్ధి భావనలను ఆధారంగా చేసుకుని తరువాత ఆర్థికవేత్తలు ఒక వృద్ధి సిద్ధాంతాన్ని అభివృద్ధి చేశారు

సిద్ధాంతంలోని ప్రధాన అంశాలు

1) సహజ సూత్రము - అదృశ్య హస్తము :- ఆడమ్‌స్మిత్ అభిప్రాయంలో ఆర్థిక వ్యవస్థలో స్వేచ్ఛా వ్యాపారం ఉన్న యెడల ప్రతి వ్యక్తి, సంపదను అధికం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తారు. తద్వారా మొత్తం దేశ సంపద అత్యధిక స్థాయికి చేరుతుంది. ఆర్థిక వ్యవస్థలో సమస్యలు అదృశ్యహస్తం ద్వారా పరిష్కరింపబడతాయని ప్రభుత్వ జోక్యం ఆర్థిక వ్యవహారాలలో అవసరం లేదని ఆడమ్‌స్మిత్ అభిప్రాయం.

2) శ్రమ విభజన :- శ్రమ విభజన ద్వారా శ్రామికుల ఉత్పాదకశక్తిని అధికం చేయవచ్చు. అయితే శ్రమ విభజన అనేది మార్కెట్ పరిమాణాన్ని ఆధారపడి ఉంటుంది. కనుక మార్కెట్ విస్తరణ జరిగే కొలది శ్రమ విభజనకు అవకాశం పెరుగుతుంది. మార్కెట్ విస్తరణ జరిగే ~~కాలంలో~~ దానికి స్వేచ్ఛా వ్యాపారం మరియు అంతర్జాతీయ వ్యాపారం అభివృద్ధి చెందాలి.


3) మూలధన సంచయనం :- శ్రమ విభజనకు మూలధన సంచయనం అవసరం. ఆర్థికాభివృద్ధికి అత్యవసర నిబంధన "మూలధనం పెరుగుదల". మూలధన పెరుగుదల పొదుపుపై ఆధారపడి ఉంటుంది. శ్రామికులకు పొదుపు చేయగల శక్తి ఉండదు. కనుక భూస్వాములు, పెట్టుబడిదారులు పొదుపుకు ఆధారమని ఆడమ్ స్మిత్ అభిప్రాయం

4) పెట్టుబడి - లాభాలు :- పెట్టుబడిదారులు లాభాలు సంపాదించడానికి పెట్టుబడి పెడతారు. అయితే క్రమేణా పెట్టుబడిదారులలో పోటీ, వేతనాలలో పెరుగుదల, పెట్టుబడి మార్గాలు తగ్గడం మొదలైన కారణాల వలన లాభాల రేటు తగ్గుతుంది. అంటే ఆర్థికాభివృద్ధి జరిగేకొలదీ లాభాల రేటు తగ్గుతుందని ఆడమ్ స్మిత్ అభిప్రాయం

5) ఆర్థికాభివృద్ధి కర్తలు :- ఆడమ్ స్మిత్ అభిప్రాయంలో వ్యవసాయదారులు, పారిశ్రామికులు వర్తకులు మరియు వ్యాపారస్థులు ఆర్థికాభివృద్ధి ప్రక్రియకు కర్తలు.

6) వృద్ధి ప్రక్రియ :- దేశంలో ఆర్థికాభివృద్ధికి కావలసిన పొదుపు, వ్యవస్థాపూర్వక, రాజకీయ అంశాలు ఉన్నప్పుడు ప్రారంభంలో ఒక వృద్ధి రేటును సాధిస్తుంది. దీని ద్వారా మార్కెట్ విస్తరణ జరుగుతుంది. ఫలితంగా శ్రమ విభజన పెరుగుతుంది. ఉత్పాదకత పెరుగుతుంది. మరింత వృద్ధిని సాధించడం జరుగుతుంది. ఈ విధంగా ఒక వృద్ధిలో కూడిన సంపూర్ణ దశ ఏర్పడుతుంది.

7) నిశ్చల స్థితి :- పెట్టుబడిదారులలో పోటీ, లాభదాయక పెట్టుబడి మార్గాలు తగ్గడం మొదలైన కారణాల వలన లాభాలు తగ్గుతాయి. తద్వారా పెట్టుబడి తగ్గుతుంది. చివరకు పెట్టుబడిదారీ వ్యవస్థ ఒక నిశ్చల స్థితికి చేరుతుంది. ఈ స్థితిలో మూలధనం పెరుగుదల ఆగిపోతుంది. తలసరి ఆదాయంలో మార్పు ఉండదు. వేతనాలు జీవనాధార స్థాయికి సమానంగా ఉంటాయి. ఆర్థిక వ్యవస్థ ఒక చలనం లేని స్థితికి వస్తుంది. ఆర్థికాభివృద్ధి నిరంతరంగా జరగదని ఆడమ్ స్మిత్ అభిప్రాయం.




రేఖాపటంలో A నుండి S వరకు వృద్ధి పెరుగుతూ ఉన్నది. S బిందువు తరువాత ఆర్థిక వ్యవస్థ నిశ్చల స్థితికి చేరుకుంది. ఈ బిందువు నుండి వృద్ధి జరగదని ఆడమ్‌స్మిత్ అభిప్రాయం.

<u>విమర్శ:-</u>

→ ఆడమ్‌స్మిత్ పెట్టుబడిదారులు - శ్రామికులు అని రెండు తరగతులుగా సమాజాన్ని విభజించారు; కానీ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో <u>మధ్యతరగతి వర్గం</u> ముఖ్యమైన స్థానాన్ని కలిగి ఉంది.

→ పెట్టుబడి దారులు, భూస్వాములు మాత్రమే పొదుపు చేస్తారు. అనే భావన ఆధునిక ఆర్థిక వ్యవస్థలకు వర్తించదు.

→ ఆర్థిక వ్యవహారాలలో ప్రభుత్వ జోక్యం లేకుండా ఉండటం, స్వేచ్ఛా వ్యాపారం, అదృశ్య హస్తం, పరిపూర్ణ పోటీ మొదలైనవి ఆధునిక ఆర్థిక వ్యవస్థలకు వర్తించవు.

→ ఆర్థిక వ్యవస్థలో ఉద్యమదారుని కీలకపాత్రను ఆడమ్‌స్మిత్ గుర్తించలేదు.

→ ఆర్థిక వ్యవస్థ నిశ్చల స్థితికి చేరుతుందనేది అవాస్తవం.

ఆడమ్‌స్మిత్ వృద్ధి భావనలపై విమర్శలు ఉన్నప్పటికీ శ్రమ విభజన, మూలధన సంచయనం, పొదుపు మొదలైన వాటికి ప్రాధాన్యత ఇచ్చారు. అభివృద్ధి చెందుతున్న దేశాల వృద్ధి ప్రక్రియలో ఈ అంశాలు కీలక పాత్రను పోషిస్తాయి.

Q) కార్ల్ మార్క్స్ వృద్ధి సిద్ధాంతాన్ని వివరించండి?

A) కార్ల్ మార్క్స్ తన రచనలలో ఆర్థిక వృద్ధి సూత్రాలకు ప్రాధాన్యతను ఇచ్చారు. ఆయన రచనలలో చరిత్ర, ఆర్థిక మరియు రాజకీయ సూత్రాలు అన్నీ కలిసి ఉన్నాయి.

మార్క్స్ సిద్ధాంతం మూడు ముఖ్యమైన భావనల మీద ఆధారపడి ఉంది.

అవి — 1. చారిత్రక భౌతిక వాదం
2. మిగులు విలువ.
3. శ్రామిక వేతన రేటు.

<u>చారిత్రక భౌతిక వాదం</u> :- సమాజంలోని వివిధ వర్గాల మధ్య సంఘర్షణ మరియు ఆర్థిక కారణాలే చరిత్రలోని సంఘటనలకు మూలము. ఇదే చారిత్రక భౌతిక వాదము.

<u>మిగులు విలువ</u> :- కార్ల్ మార్క్స్ అభిప్రాయంలో విలువ మొత్తం శ్రమ చేతనే ఉత్పత్తి చేయబడుతుంది. యంత్రాలు ఉత్పత్తిలో వాడబడినా అవి కూడా మానవ శ్రమలో నిర్మితమైనవే కాబట్టి విలువను సృష్టించేది ఒక శ్రమ మాత్రమే.

కాని పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలలో ఉత్పత్తి సాధనాలన్నీ పెట్టుబడి దారుల యాజమాన్యంలో ఉంటాయి. వీరు శ్రామిక శక్తిని కొనుగోలు చేయడం ద్వారా వస్తూత్పత్తి చేస్తారు. ఈ వస్తూత్పత్తి విలువ అన్ని ఉత్పత్తి సాధనాలను పొందే ప్రతిఫలం కంటే ఎక్కువగా ఉంటుంది. ఈ మిగులు అంతా పెట్టుబడి దారులు అనుభవిస్తారు. అనగా శ్రామికుల ఉత్పత్తిని వారికి ఇవ్వకుండా పెట్టుబడి దారులు దోచేస్తారని కార్ల్ మార్క్స్ అభిప్రాయం.

<u>శ్రామిక పీడన రేటు</u> :- శ్రామికులు ఉత్పత్తి చేసిన విలువకు - వారికి చెల్లించే వేతనాలకు ఉండే నిష్పత్తి శ్రామిక పీడన రేటును తెలియజేస్తుంది. కార్ల్ మార్క్స్ దీనిని క్రింది విధంగా తెలియజేశారు.

## మార్క్స్ అభిప్రాయంలో

ఉత్పత్తి మొత్తం విలువ = c+v+s

c= Constant capital – స్థిర మూలధనం (యంత్రాలు, ముడి పదార్థాలు)
v= variable capital – చర మూలధనం (శ్రామిక వేతనాలు)
S= Surplus value – మిగులు విలువ.

→ తయారైన వస్తువుల విలువ నుండి 'c' మరియు 'v' తీసివేయగా మిగిలినది మిగులు విలువ.

- స్థిర మూలధనానికి- చరమూలధనానికి మధ్య ఉంటే నిష్పత్తి ని organic composition of capital అంటారు
- మిగులు విలువకు, చర మూలధనానికి మధ్య ఉంటే నిష్పత్తిని అంటే శ్రామిక పీడన రేటు అంటారు.

కార్ల్ మార్క్స్ అభిప్రాయంలో శ్రామిక పీడన రేటు పెరిగే కొలది పెట్టుబడిదారుల లాభాల రేటు పెరుగుతూ ఉంటుంది. పెట్టుబడిదారుల ప్రధాన లక్ష్యం లాభాలను గరిష్ఠం చేసుకోవడం. దానికోసం శ్రామికుల పనిగంటలు పెంచడం వేతనాలు తగ్గించడం, ఉత్పత్తిలో శ్రామికుల బదులుగా యంత్రాలను వాడటం మొదలైనవి చేయవచ్చు.

అయితే పనిగంటలు పెంచడానికి వేతనాలు తగ్గించడానికి పరిమితులు ఉన్నాయి. కనుక నూతన ఉత్పత్తి పద్ధతులను ప్రవేశపెట్టడానికి పెట్టుబడిదారులు ప్రయత్నిస్తారు. ఇది మూలధన సాంద్రతమైనది కనుక శ్రమ అవసరాన్ని తగ్గిస్తాయని మార్క్స్ అభిప్రాయం.

## చక్రీయ ఆర్థిక వృద్ధి - ఆర్థిక సంక్షోభం

మార్క్స్ అభిప్రాయం ప్రకారం పెట్టుబడి దారీ ఆర్థిక వ్యవస్థలో రెండు కారణాల వల్ల సంక్షోభం ఏర్పడవచ్చు. అవి

31

(1) ఆర్థికవృద్ధి జరిగే కొలది లాభాల రేటు తగ్గడం వల్లన పెట్టుబడి పెట్టే శక్తి తగ్గుతుంది. దీనివలన శ్రామికులకు డిమాండ్ తగ్గుతుంది.

(2) పెట్టుబడి పెట్టువలెననే ఆకాంక్షలో పెట్టుబడి దారులు, పేదరికంలో శ్రామిక వినియోగాన్ని తగ్గించడం వల్లన ఉత్పత్తైన వస్తువులకు తగినంత డిమాండ్ లేక సంక్షోభం ఏర్పడుతుందని మార్క్స్ అభిప్రాయం.

## వర్గ సంఘర్షణ - పారిశ్రామిక రిజర్వ్ సేన - పెట్టుబడి దారీ వ్యవస్థ పతనం

పెట్టుబడిదారులు ప్రవేశపెట్టిన నూతన సాంకేతిక పద్ధతుల వల్లన శ్రామికులు నిరుద్యోగులు అవుతారు. మరియు చిన్న, చిన్న సంస్థలు మూతబడి వారు కూడా శ్రామిక వర్గంలో చేరతారు. వీరంతా పారిశ్రామిక రిజర్వ్ సేనగా మారి శ్రామిక జీవితానికి వ్యతిరేకంగా విప్లవం చేయడం ద్వారా పెట్టుబడి దారీ వ్యవస్థ పతనమై సామ్యవాద ఆర్థిక వ్యవస్థ ఏర్పడుతుంది.

## మార్క్స్ సిద్ధాంతంలోని లోపాలు :-

→ పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ పతనమవుతుందని మార్క్స్ భావించారు కానీ వాస్తవంగా ఇది జరగలేదు. ఇప్పటికీ ఇంగ్లాండ్, అమెరికా వంటి దేశాలు పెట్టుబడి దారీ వ్యవస్థలుగానే ఉన్నాయి. సంపన్న దేశాలుగా మారాయి.

→ సాంకేతిక ప్రగతి శ్రమను తగ్గించేదిగా మార్క్స్ భావించారు. కానీ సాంకేతిక ప్రగతి వలన ఉత్పత్తి కూడా పెరిగి లాభాలు పెరిగే అవకాశం ఉంది. మరియు సాంకేతిక ప్రగతి శ్రామిక ఉత్పాదకతను పెంచుతుంది.

→ ప్రస్తుత వ్యవస్థలలో శ్రామికులు సంఘటితమవ్వడం శ్రామికులు జీవితాన్ని సమర్థవంతంగా నడుపుతున్నారు.

→ మార్క్స్ కూడా మధ్య తరగతి వర్గాన్ని విస్మరించారు.

(3) రోస్టోవ్ దశల సిద్ధాంతాన్ని (లేదా) వృద్ధి సోపానాలను వివరించండి! 37

(A) ఆచార్య B. రోస్టోవ్ ఆర్థికాభివృద్ధిలో 5 దశలను వివరించారు. అవి

(1) సాంప్రదాయ సమాజం
(2) ప్లవనదశకు ముందు ఉండవలసిన నిబంధనలు
(3) ప్లవనదశ.
(4) పరిపక్వ దశకు గమనం.
(5) భారీ వినియోగ దశ.

(1) <u>సాంప్రదాయ సమాజం</u>:- రోస్టోవ్ అభిప్రాయంలో సాంప్రదాయ సమాజం అనగా న్యూటన్‌కు ముందు ఉన్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా ఏర్పడిన పరిమితమైన ఉత్పత్తి ఫలాల ఆధారంగా నిర్మించబడిన సమాజం.

ఈ సమాజంలో ఆర్థికాభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నప్పటికీ పరిమితమైన సాంకేతిక పరిజ్ఞానం వలన తలసరి ఆదాయం తక్కువ స్థాయిలో ఉంటుంది. అధికారం భూస్వాముల చేతిలో ఉంటుంది. 75% మంది ప్రజలు <u>వ్యవసాయ రంగంపై</u> ఆధారపడి ఉంటారు. ఆదాయం ఎక్కువగా అనుత్పాదకంగా అంటే దేవాలయాల నిర్మాణం, వివాహాలు, యుద్ధాలు మొదలైన వాటిపై ఖర్చుపెడతారు.

(2) <u>ప్లవన దశకు</u> <u>ముందు</u> <u>ఉండవలసిన</u> <u>నిబంధనలు</u>:- రోస్టోవ్ అభిప్రాయంలో ఈ దశలో మూడు ముఖ్యమైన మార్పులు రావాలి

-> రవాణా, సమాచారం మొదలైన అవస్థాపనా సౌకర్యాల అభివృద్ధి జరగాలి
-> వ్యవసాయ రంగంలో సాంకేతిక విప్లవం రావాలి
-> మూలధన వస్తువుల దిగుమతులు విస్తరించాలి.

ఈ అంశాలతో పాటు విద్య, ఔత్సాహిక వ్యవస్థాపకత్వం, పొదుపు-పెట్టుబడులు పెంచుకోవటం మొదలైనవి అన్నీ జరిగే దాన్ని రోస్టోవ్ రెండవ దశగా పేర్కొన్నారు.

3) **ప్రస్థానదశ** :- సమాజ పరిణామంలో ఈ దశ చాలా కీలకమైనది. ఆర్థికాభివృద్ధి అనేది ఈ దశ యొక్క ప్రధానంగా లక్షణం. ఆర్థిక వ్యవస్థలో గుణాత్మక మార్పులు వస్తాయి. శాస్త్రీయ విజ్ఞానం సంభవిస్తుంది ఉత్పత్తి పద్ధతులలో మార్పులు వస్తాయి.

ఈ ప్రస్థాన దశ రెండు దశాబ్దాలు ఉంటుందని రోస్టోవ్ అభిప్రాయం. ప్రస్థానదశ సంభవించాలంటే క్రింది నిబంధనలు ఉండాలి.

→ జాతీయాదాయంలో నికర పెట్టుబడి శాతం పెరగాలి. 10% కంటే ఎక్కువ ఉండాలి

→ ప్రధానమైన రంగాలు అభివృద్ధి జరగాలి.

→ అభివృద్ధిని ప్రోత్సహించే పరిస్థితులు ఉండాలి.

4) **పరిపక్వదశకు గమనం** :- అప్పటివరకు సాధించిన ఆధునిక సాంకేతికపరిజ్ఞాన అన్ని రంగాల అభివృద్ధికి వర్తింపజేసే దీర్ఘకాల స్వయం సమృద్ధి సాధనా దశను పరిపక్వ దశ అంటారని రోస్టోవ్ తెలిపారు. ఈయన అభిప్రాయంలో ఈ దశ 4 దశాబ్దాలు కొనసాగుతుంది. ఈ దశలో పాత ఉత్పత్తి పద్ధతుల స్థానంలో నూతన ఉత్పత్తి పద్ధతులు అమలు చేయబడతాయి. శ్రామికుల నైపుణ్యాలు పెరుగుతాయి. వేతనాలు పెరుగుతాయి. శ్రామికులు సంఘటితం అవుతారు. సామర్థ్యం గల ఉద్యోగులు పెరుగుతారు. ఆర్థిక వ్యవస్థకు ఒడిదుడుకులను తట్టుకోగల శక్తి పెరుగుతుంది.

5) **భారీ వినియోగ దశ** :- ఈ దశలో వినియోగ వస్తువుల వాడకం అధికంగా ఉంటుంది. సమాజం దృష్టి సప్లై నుండి డిమాండ్‌కు, ఉత్పత్తి సమస్యల నుండి వినియోగ సమస్యలకు చివరకు శ్రేయస్సు అనే భావనకు చేరుతుంది.

**విమర్శ** :- ఆర్థిక వ్యవస్థ యొక్క అభివృద్ధి ప్రక్రియలో రోస్టోవ్ చెప్పిన 5 దశలు అనివార్యమా అని చాలా మంది ఆర్థికవేత్తలు ప్రశ్నించారు. ప్రతిదేశం ఈ 5 దశలనూ దాటుతుందని ఖచ్చితంగా చెప్పలేమని కొందరి అభిప్రాయం.

→ అమెరికా, కెనడా మొదలైన దేశాలు సాంప్రదాయ సమాజం అనే దశ లేకుండానే అభివృద్ధిని సాధించాయి.

→ ప్లవన దశకు చేరడానికి రోస్టోవ్ తెలిపిన అన్ని నిబంధనలను తప్పకుండా పాటించవలసిన అవసరం లేదని కొందరి అభిప్రాయం.

→ కొన్ని దేశాలలో పరిపక్వదశకు చేరకుండానే భారీ వినియోగ దశకు చేరుకున్నట్లు కొందరు ఆర్థికవేత్తలు తెలిపారు. ఉదా:- భారతదేశం



(4) షుంపీటర్ ఆర్థిక వృద్ధి నమూనాను వివరించండి.

(A) జోసెఫ్ షుంపీటర్ తన ఆర్థిక వృద్ధి సిద్ధాంతాన్ని 1911 లో ప్రచురించిన "The Theory of Economic Development" అనే గ్రంథంలో పేర్కొన్నారు. తన వృద్ధి సిద్ధాంతంలో షుంపీటర్ నవకల్పనలకు, ఉద్యమదారునికి ప్రధాన స్థానాన్ని ఇచ్చారు.

నవకల్పనలు :- షుంపీటర్ అభిప్రాయంలో ఆర్థికాభివృద్ధికి ప్రధాన కారకం నవకల్పనలు. నవకల్పనలు ఉత్పత్తి కారకముల ఉత్పాదక శక్తిని పెంచి ఉత్పత్తి ఫలాన్ని మారుస్తాయి. నవకల్పనలు క్రింది విధంగా ఉండవచ్చు.

→ నూతన వస్తువులను ప్రవేశపెట్టుట
→ వస్తువులలో గుణాత్మక మార్పును ప్రవేశపెట్టుట.
→ నూతన ఉత్పత్తి పద్ధతిని ప్రవేశపెట్టుట.
→ వ్యవస్థల నిర్మాణంలో మార్పులు మొదలైనవి... ఈ నవకల్పనల వలన స్వయం ప్రేరిత పెట్టుబడి ఏర్పడుతుంది. నవకల్పనలు, స్వయం ప్రేరిత పెట్టుబడి ఆర్థిక వ్యవస్థలో అంతవరకూ నెలకొని ఉన్న సమతౌల్య స్థితిని మారుస్తాయి.

ఉద్యమదారులు :- షుంపీటర్ దృష్టిలో ఉద్యమదారుడంటే ఉత్పత్తి పద్ధతులలో నవకల్పనలను ప్రవేశపెట్టి, నష్టభయాన్ని భరించేవాడు. నవకల్పనలకు ప్రయోజనాన్ని సమకూర్చుకోవడం, ఉత్పత్తి కారకాలను సమన్వయపరచడం, ఉత్పత్తి చేయడం మొ|| ఉద్యమదారులు నిర్వహిస్తారు. కనుక ఆర్థికాభివృద్ధిలో ఉద్యమదారుడు కీలకపాత్ర వహిస్తాడు.

బ్యాంకు పరపతి :- షుంపీటర్ ఆర్థిక నమూనాలో మరొక ముఖ్యమైన అంశం బ్యాంకు పరపతి. ఉద్యమదారుడు తనకు కావలసిన ద్రవ్య వనరులను

35 బ్యాంకులు సృష్టించే పరపతి నుండి సమకూర్చుకుంటారు. ఉత్పత్తి నుండి వచ్చిన లాభాలనుండి బ్యాంకు పరపతిని చెల్లిస్తారు.

చక్రీయ రూప ఆర్థికాభివృద్ధి :- నవకల్పనల వల్ల ఉత్పత్తి వ్యయాలు తగ్గుతాయి. ధరలు తగ్గుతాయి. డిమాండ్ పెరుగుతుంది. ఆదాయాలు పెరుగుతాయి. అనేక ఇతర పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయి. అయితే ఈ అభివృద్ధి నిరంతరం కొనసాగదు. నవకల్పనల ప్రభావం క్రమేణా క్షీణిస్తుంది. ఉత్పత్తిదారుల లాభాలు తగ్గుతాయి. నూతన పరిశ్రమలను నెలకొల్పడం తగ్గుతుంది. ఆదాయాలు తగ్గుతాయి. ఆర్థిక వ్యవస్థ మరొక సమతౌల్య స్థితికి చేరుతుంది. కాని ఈ సమతౌల్యం, గత సమతౌల్యం కంటే ఎక్కువ స్థాయిలో ఉంటుంది.

మరలా నూతన నవకల్పన ఆర్థికాభివృద్ధిని పునః ప్రారంభిస్తుంది. మరలా తిరోగమనం, మరలా నవకల్పన ఈ విధంగా ఆర్థికాభివృద్ధి చక్రీ మవుతుంది.

పెట్టుబడిదారీ వ్యవస్థ మార్పు:- షుంపీటర్ అభిప్రాయంలో ఆర్థికాభివృ(ద్ధి) వలన వచ్చే సాంఘిక పరిణామాలు, పెట్టుబడిదారీ వ్యవస్థ విజయాలు పెట్టుబడిదారీ వ్యవస్థలో మార్పులకు కారణమవుతాయి.

నవకల్పన ఒక సాధారణ విధానమవుతుంది. పెట్టుబడిదారీ వ్యవస్థను వ్యతిరేకించే వ్యక్తులు బయలుదేరతారు. ఈ కారణంగా పెట్టుబడిదారీ వ్యవస్థ స్థానంలో సామ్యవాద వ్యవస్థ ఏర్పడుతుందని షుంపీటర్ భావించారు.

షుంపీటర్ సిద్ధాంతం - సుగుణాలు :-

→ సమయం ప్రతి పెట్టుబడికి ప్రాధాన్యత ఇచ్చిన మొదటి ఆర్థికవేత్త షుంపీటర్

→ నవకల్పనలకు ప్రాధాన్యతను ఇచ్చారు

→ ఆర్థికాభివృద్ధి చక్రీయ రూపంలో కొనసాగుతుందని వ్యాపార చక్రాలు అనే భావనకు నాంది పలికారు.

లోపములు:-

→ ఆధునిక పరిశ్రమలలో ఉత్పత్తిదారు ఎవరో అనుమానంగా కష్టం.
→ నవకల్పన ఒక్కటే ఆర్థికాభివృద్ధికి కారణం కాదు.
→ షుంపీటర్ సిద్ధాంతం ఉత్పత్తికి ప్రాధాన్యమిస్తుంది. కానీ ఆర్థికాభివృద్ధిలో ఉత్పత్తితో పాటు వినియోగం కూడా ప్రధానపాత్ర పోషిస్తుంది.
→ పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలు క్రమంగా సామ్యవాద వ్యవస్థ వైపు నడుస్తాయని షుంపీటర్ పేర్కొన్నారు. కానీ వాస్తవంగా అలా జరగదు. సామ్యవాద లక్షణాలు గల దేశాల వర్గం లోపాలు తొలగించుకొని పెట్టుబడిదారీ వ్యవస్థలు గానే కొనసాగుతున్నాయి.

(5) రాబిన్సన్ వృద్ధి నమూనా (లేదా) రాబిన్సన్ స్వర్ణయుగమును వివరించండి.

(A) శ్రీమతి జోన్ రాబిన్సన్ <u>మూలధన సంచయనం</u> అను గ్రంథంలో ఒక ఆర్థిక నమూనాను రూపొందించారు.

<u>రాబిన్సన్ వృద్ధి నమూనా - ప్రమేయాలు</u>:-

→ స్వేచ్ఛా ఆర్థిక వ్యవస్థ ఉంటుంది.
→ విదేశీ వ్యాపారం లేని మూసివేయబడిన ఆర్థిక వ్యవస్థ ఉంటుంది.
→ మూలధనము - శ్రమ రెండు ఉత్పత్తికారకాలు మాత్రమే ఉంటాయి. స్థిర నిష్పత్తిలో ఉపయోగిస్తారు.
→ సాంకేతిక ప్రగతిలో మార్పు ఉండదు.
→ శ్రామికుల కొరత లేదు.
→ సమాజంలో శ్రామికులు - ఉత్పత్తిదారులు అని రెండు వర్గాలు మాత్రమే ఉంటాయి. జాతీయ ఆదాయం ఈ రెండు వర్గాల మధ్య పంపిణీ చేయబడుతుంది.
→ శ్రామికులు వేతనం మొత్తం వినియోగిస్తారు. పొదుపు చేయరు.
→ ఉత్పత్తిదారులు ఆదాయం అంతా పెట్టుబడి పెడతారు.
→ మూలధన సంచయనం లేని మొదలు లాభాలుంటాయి.

<u>వృద్ధి నమూనాలోని ప్రధాన అంశాలు</u>:-

→ జాతీయ ఆదాయం మొత్తం వేతనాలకు మరియు మొత్తం లాభాలకు సమానం

→ మూలధన సంచయనానికి ఆధారం లాభనియమం. లాభం. ఆదాయం, శ్రామిక ఉత్పాదకత, వాస్తవ వేతనరేటు మరియు మూలధన-శ్రమ నిష్పత్తిపై ఆధారపడి ఉంటుంది.

→ లాభాల రేటు పెరగాలంటే ఆదాయం స్థిరంగా ఉండి వేతనాలు తగ్గాలి లేదా ఆదాయం పెరిగి వేతనాలు స్థిరంగా ఉండాలి. లేదా మూలధన-శ్రమ నిష్పత్తి తగ్గాలి.

→ ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటును నిర్ణయించే అంశాలలో జనాభా పెరుగుదల రేటు కూడా ముఖ్యమైనది.

## రాబిన్‌సన్ స్వర్ణయుగము :-

→ జనాభా పెరుగుదల రేటు మూలధన పెరుగుదల రేటుకు సమానమైనప్పుడు ఆర్థిక వ్యవస్థ సంపూర్ణ ఉద్యోగితా స్థాయి సమతౌల్యంలో ఉంటుంది. ఈ స్థితిని రాబిన్‌సన్ 'స్వర్ణయుగంగా' అభివర్ణించారు. ఈ స్థితిలో ఆర్థిక వృద్ధి ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా స్థిరంగా ఉంటుంది. సాంకేతిక ప్రగతి స్థిరంగా ఉంటుంది. జనాభా స్థిర రేటులో పెరుగుతుంది. లభించే శ్రామికులందరికీ ఉత్పాదక శక్తిని కల్పించేలా మూలధన సంచయనం పెరుగుతుంది. ఆర్థిక వ్యవస్థలో అంతర్గత వైరుధ్యాలుండవు.

ఒక వేళ జనాభా పెరుగుదల రేటు మరియు మూలధన పెరుగుదల రేటు మధ్య అసమతౌల్యం ఏర్పడితే వేతనాలు, సాంకేతిక పరిజ్ఞానం మొదలైనవి మరల ఆ రెండింటి మధ్య సమతౌల్యాన్ని తీసుకు వస్తాయి. స్వర్ణయుగంలో ఆర్థికవ్యవస్థ తన సామర్థ్యానికి తగిన వృద్ధిరేటును (Potential Growth rate) సాధిస్తుంది. ఆర్థిక వృద్ధిని బట్టి వ్యవస్థలో స్వర్ణయుగ స్థితి కూడా మారుతూ ఉంటుందని, వృద్ధి రేటు స్థిరంగా ఉన్నప్పుడు నిశ్చల స్వర్ణయుగ స్థితి ఏర్పడుతుందని ఇది ఒక ప్రత్యేక పరిస్థితి అని జోన్ రాబిన్‌సన్ అభిప్రాయము.

---

38

## Unit-IV

## ఉత్పత్తి పద్ధతుల ఎంపిక (Choice of techniques)

(1) శ్రమ సాంద్రత మరియు మూలధన సాంద్రత పద్ధతి అంటే ఏమిటి? వాటి సుగుణాలు మరియు దోషాలను వివరించండి!

(A) ఒక ఆర్థిక వ్యవస్థకు అందుబాటులో ఉన్న వివిధ ఉత్పత్తి పద్ధతుల నుండి అనువైన ఒక ఉత్పత్తి పద్ధతి ఎనుకునే ప్రక్రియను ఉత్పత్తి పద్ధతుల ఎంపిక అంటారు. సాధారణంగా ఒకే ఆర్థిక వ్యవస్థలో కొన్ని ఉత్పత్తి పద్ధతులు మూలధన సాంద్రమైనది గాను, మరికొన్ని శ్రమ సాంద్రతమైనది గాను ఉంటాయి. ఈ పరిస్థితులలో ఉత్పత్తిదారుడు తన ఉత్పత్తి వ్యయాన్ని కనిష్ఠ స్థాయికి చేర్చే ఉత్పత్తి పద్ధతిని ఎనుకోవలసి ఉంటుంది. శ్రమ కంటే మూలధనం సాపేక్షంగా ఎక్కువగా ఉన్నప్పుడు మూలధన సాంద్రత పద్ధతిని ఎంపిక చేసుకుంటారు.

1) శ్రమ సాంద్రత పద్ధతి - సుగుణాలు :- అభివృద్ధి చెందుతున్న దేశాలలో శ్రామిక సాపేక్ష లభ్యత ఎక్కువగా ఉంటుంది. కాబట్టి దేశాలు శ్రమ సాంద్రమైన ఉత్పత్తి పద్ధతులను ఎంపిక చేసుకోవాలని రాగ్నార్ నర్క్స్, డాబ్స్ కెయిర్ క్రాస్ మొ||లగు ఆర్థిక వేత్తలు సూచించారు. ఈ పద్ధతి ద్వారా అభివృద్ధి చెందుతున్న దేశాలకు కలిగే లాభాలను ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు.

ఉద్యోగ అవకాశాలు సృష్టించడం :- శ్రమ సాంద్రతమైన ఉత్పత్తి పద్ధతులు ఎక్కువ మంది శ్రామికులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో జనాభా విస్ఫోటనం వల్ల పెరిగే నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి ఈ పద్ధతులు ఎంతగానో ఉపయోగపడతాయి.

మూలధన కొరత సమస్యను పరిష్కరించడం :- సాధారణంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు తీవ్రమైన మూలధనం కొరత సమస్యతో పాటు ఆధునిక మూలధన వస్తువుల కొరత సమస్యను కూడా ఎదుర్కొంటున్నాయి. మూలధనాన్ని ఆదా చేసే శ్రమ సాంద్రత పద్ధతులను అనుసరించడం వల్ల ఈ సమస్యను కొంత వరకు తగ్గించవచ్చు.

39 వికేంద్రీకరణ :- శ్రమ సాంద్రతమైన పద్ధతులు పారిశ్రామిక వికేంద్రీకరణకు దోహదపడి కర్మాగార వ్యవస్థలో ఉత్పన్నమయ్యే చెడు ప్రభావాలని నివారించడానికి వీలు కల్పిస్తాయి.

ఆదాయ పంపిణీపై అనుకూల ప్రభావం :- శ్రమ సాంద్రతమైన ఉత్పత్తి పద్ధతులు నిరపేక్షకంగా తక్కువ ఆదాయం కలిగి ఉన్నవారికి సొంతం శ్రామికుల ఆదాయ స్థాయిని పెంపొందించడానికి తోడ్పడుతాయి, ధనికులను మరింత ధనికులుగా చేసే అవకాశం ఈ ఉత్పత్తి పద్ధతులలో ఉండదు కాబట్టి శ్రమ సాంద్రత ఉత్పత్తి పద్ధతులు ఆదాయ పంపిణీపై అనుకూల ప్రభావం కలుగజేస్తాయి.

ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడం :- శ్రమ సాంద్రత పద్ధతుల ద్వారా వినియోగ వస్తువుల సరఫరాను అవసరమైనప్పుడు వేగంగా పెంచడానికి వీలు కలుగుతుంది. కాబట్టి ద్రవ్యోల్బణ పరిస్థితులు ఎదుర్కోవడానికి శ్రమ సాంద్రత పద్ధతి ఉపయోగపడుతుంది.

శ్రమ సాంద్రత పద్ధతి - లోపాలు :-

శ్రమ సాంద్రతమైన ఉత్పత్తి పద్ధతుల ద్వారా అభివృద్ధి చెందుతున్న దేశాలకు కొన్ని లాభాలు ఉన్నప్పటికీ క్రింది పేర్కొన్న లోపాలు కూడా ఉన్నాయి.

స్వల్పకాల ప్రయోజనకరమైనవి :- శ్రమ సాంద్రత పద్ధతులు స్వల్పకాలంలో ఉత్పత్తి సాధించడానికి తోడ్పడతాయి. కానీ దీర్ఘకాల అభివృద్ధికి తోడ్పడవు.

మూలధన సంచయనానికి తోడ్పడవు :- శ్రమ సాంద్రతమైన ఉత్పత్తి పద్ధతులు ఉపాంత వినియోగ ప్రవృత్తి ఎక్కువగా ఉంటే అల్పాదాయ శ్రామికులకు ఆదాయమును సమకూర్చడానికి తోడ్పడతాయి. ఈ శ్రామికులు ఉపాంత పొదుపు ప్రవృత్తి అల్పంగా ఉండటం వల్ల పొదుపు పరిమాణం తగ్గి మూలధన పరిమాణం పెరగదు.

త్వరిత అభివృద్ధి సాధ్యం కాదు :- నత్త నడకగా సాగే శ్రమ సాంద్రమైన ఉత్పత్తి పద్ధతుల ద్వారా త్వరితగతిన ఆర్థిక అభివృద్ధి సాధించడం వీలు కాదు.

హెచ్చు ఉత్పత్తి వ్యయం :- శ్రమ సాంద్రమైన ఉత్పత్తి పద్ధతులను వినియోగించే చిన్న తరహా కుటీర పరిశ్రమలలో ఉత్పత్తి స్థాయి తక్కువగా ఉండటం వల్ల అంతర్గత ఆదాలు లభించే అవకాశం లేదు కాబట్టి ఉత్పత్తి వ్యయం హెచ్చుగా ఉంటుంది.

ముందు అనుబంధాలు - వెనుక అనుబంధాలు ఉండవు :- శ్రమ సాంద్రతమైన ఉత్పత్తి పద్ధతులను వినియోగించే చిన్న తరహా పరిశ్రమల ద్వారా ముందు -వెనుక అనుబంధాలు విస్తృతంగా లభించవు. కాబట్టి యితర అనుబంధ పరిశ్రమలు అభివృద్ధి చెందే అవకాశం ఉండదు.

* మూలధన సాంద్రత పద్ధతి సుగుణాలు :-

ఆర్థిక వ్యవస్థ చాలా వెనుకబడి ఉండే దేశాలలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానానికి వీలైనంత భారీ తరహాలో వినియోగించడంతోనే ఆర్థికాభివృద్ధి సాధ్యపడుతుంది అని H లెబెన్ స్టీన్ మరియు W. గలెన్సన్ లు అభిప్రాయ పడ్డారు. మూలధన సాంద్రత పద్ధతి యొక్క సుగుణాలు క్రింది విధంగా వివరించవచ్చు.

త్వరితగతిన ఆర్థికాభివృద్ధి :-

శ్రమ సాంద్రమైన ఉత్పత్తి పద్ధతుల కంటే మూలధన సాంద్రమైన ఉత్పత్తి పద్ధతులను అనుసరించడం వల్ల త్వరితగతిన ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుంది. మూలధన సాంద్రమైన ఉత్పత్తి పద్ధతులను అనుసరించే భారీ తరహా పరిశ్రమలలో అనేక ముందు - వెనుక అనుబంధాలు కలిగి ఉండటం వల్ల అనుబంధ పరిశ్రమలు కూడా అభివృద్ధి చెందుతాయి. ఉత్పత్తి దారుల లాభాలు పెరిగే కొద్దీ పొదుపు పెరగడం వల్ల మూలధన సంచయనం వృద్ధి చెంది వేగవంతమైన ఆర్థికాభివృద్ధి సాధ్యపడుతుంది.

4) శ్రామిక ఉత్పాదకత పెరుగుదల :- మూలధన సాంద్రమైన ఉత్పత్తి పద్ధతుల వల్ల శ్రామికుల నైపుణ్యం పెరిగి ఉత్పాదకత కూడా పెరుగుతుంది. దీని మూలంగా ఆర్థికాభివృద్ధి సాధ్యపడుతుంది.

జీవన ప్రమాణం పెరుగుదల :- శ్రామికుల ఉత్పాదకత ఆదాయం పెరగడం వలన వినియోగ వస్తువులు, తక్కువ ధరకు లభించడం వలన శ్రామికుల వినియోగ స్థాయి పెరిగి జీవన ప్రమాణం మెరుగుపడుతుంది.

అతి తక్కువ ఉత్పత్తి వ్యయం :- మూలధన సాంద్రమైన ఉత్పత్తి పద్ధతుల వల్ల భారీ తరహా ఉత్పత్తి సాధ్యమై అంతర్గత ఆదాలు లభించడం వలన ఉత్పత్తి వ్యయాలు తగ్గుతాయి. తత్ఫలితంగా వస్తువుల ధరలు తగ్గి వినియోగదారులు లబ్ధి పొందుతారు

సాంఘిక వ్యవస్థాపనా మూలధన అభివృద్ధి :- విద్యుత్, రవాణా, గిడ్డంగులు, విమానాశ్రయాలు, విద్య, ఆరోగ్యం మొ॥ లను ఆర్థిక, సాంఘిక, మూలధన సదుపాయాలను కల్పించడంలో మూలధన సాంద్రత పద్ధతులు ఎంతో ప్రాముఖ్యతను వహిస్తాయి.

* మూలధన సాంద్రత పద్ధతి లోపాలు

మూలధన సాంద్రత పద్ధతిలో ఈ క్రింది లోపాలుంటాయి.

అభివృద్ధి చెందుతున్న దేశాలకు అన్వయించడం సాధ్య పడదు :-

అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలలో శ్రమశక్తి పుష్కలంగాను, మూలధనం కొరతగాను ఉంటాయి. కాబట్టి మూలధన సాంద్రతమైన ఉత్పత్తి పద్ధతులు ఈ దేశాలు ఉత్పత్తి ~~[illegible]~~ కారకాల అనుపాతానికి అనువుగా అనువుగా ఉండవు.

నైపుణ్యం గల శ్రామికులు లభించరు :- ఆధునిక మూలధన వస్తువులను నిర్వహించడానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం నైపుణ్యం గల శ్రామికులు అభివృద్ధి చెందుతున్న దేశాలలో లభించరు. అభివృద్ధి చెందిన దేశాల పరిస్థితులకు అనువైన ఆధునాతన యంత్రాలు అల్ప అభివృద్ధి చెందిన దేశాలలో నిరుపయోగంగా ఉంటాయి.

మూలధనాన్ని వృథా చేయడం :- అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఉండే పరిమితమైన మూలధన వనరులను కొన్ని భారీ పరిశ్రమలలో మాత్రమే పెట్టడం వల్ల అంతగా లాభం ఉండదు. ఈ పరిమితమైన మూలధనాన్ని శ్రమ సాంద్రత పద్ధతులలో విస్తృతంగా వినియోగించి-నట్లయితే ఎక్కువ మంది శ్రామికులు లబ్ధి పొందుతారు

మూలధన అవస్థాపనా సౌకర్యాలు లేకపోవడం :- సాంఘిక, ఆర్థిక అవస్థాపనా సౌకర్యాలైన విద్యుత్, రవాణా, సమాచార సదుపాయాలు, నైపుణ్యం గల శ్రామికులు మొదలైనవి ఉన్నప్పుడే మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతుల-లను వినియోగించడానికి వీలు కలుగుతుంది. కాని అల్పాభివృద్ధి చెందిన దేశాలలో ఈ సౌకర్యాలు అల్పంగా ఉంటాయి.

విదేశీ చెల్లింపులలో మార్పులు :- సాధారణంగా మూలధన సాంద్రమైన ఉత్పత్తి పద్ధతులకు అవసరమైన యంత్రాలు, పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానం మొ॥ వాటిని భారీ మొత్తంలో విదేశీ మారక ద్రవ్యాన్ని చెల్లించి దిగుమతి చేసుకోవలసి ఉంటుంది. దీని మూలంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు విదేశీ చెల్లింపుల శేషంలో తీవ్రమైన లోటు ఎదుర్కొంటున్నాయి.

(2) సంతులిత వృద్ధి సిద్ధాంతాన్ని విమర్శనాత్మకంగా వివరించండి?

(A) సంతులిత వృద్ధి సిద్ధాంతాన్ని రాగ్నార్ నర్క్స్, రోజెన్ స్టీన్ రోడాన్, ఆర్థర్ లూయిస్ మొదలైన ఆర్థిక వేత్తలు ప్రతిపాదించారు. సమగ్రమైన వివరణ ఇచ్చిన కారణంగా ఈ సిద్ధాంతం నర్క్స్ సిద్ధాంతంగా పరిగణించబడుతుంది.

"ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో ఒకే కాలంలో పెట్టుబడి పెట్టి అభివృద్ధి పరచడాన్ని సంతులిత వృద్ధి అంటారు"

వివిధ వినియోగ పరిశ్రమలు - ఉదాహరణ వస్త్ర పరిశ్రమలు, పరిశ్రమలు-వ్యవసాయం, దేశీయ రంగం - ఎగుమతుల రంగం, సాంఘిక - ఆర్థిక అవస్థాపన మొదలైన వివిధ రంగాలలో ఒకేసారి పెట్టుబడులు పెట్టి అభివృద్ధి చేయాలి.

వివిధ రంగాల మధ్య ఉన్న పరస్పర ఆధారిత వలన డిమాండ్ మరియు సప్లైల మధ్య సంతులిత ఏర్పడుతుంది. వివిధ రంగాలు ఒకే

సమయంలో అభివృద్ధి చెందడం వలన ఉద్యోగిత పెరుగుతుంది. తద్వారా ప్రజల ఆదాయాలు పెరుగుతాయి. వస్తు, సేవలకు డిమాండ్ పెరుగుతుంది. తద్వారా డిమాండ్ - సప్లై ల మధ్య సంతులిత ఏర్పడుతుంది.

**సిద్ధాంత వివరణ :-** నర్క్స అభిప్రాయంలో అభివృద్ధి చెందుతున్న దేశాల పేదరికపు విష వలయంలో చిక్కుకొని ఉంటాయి. ఇవి ఆర్థికాభివృద్ధికి అవరోధంగా ఉంటాయి. ఈ విషవలయాలను ఛేదించి ఆర్థికాభివృద్ధి సాధించా-లంటే వివిధ రంగాలలో ఒకే సారి పెట్టుబడి జరగాలి. దీని వలన మార్కెట్ విస్తరణ జరుగుతుంది. సప్లైకు తగిన డిమాండ్ సృష్టించబడుతుంది.

**సంతులిత వృద్ధి - లాభములు :-**

→ ఆర్థిక వ్యవస్థ ఉత్పాదక సామర్థ్యం పెరుగుతుంది.

→ భారీ ఉత్పత్తి లాభాలు ద్వారా ఉత్పత్తిలో పెరుగుతున్న ప్రతిఫలాలు వస్తాయి

→ మార్కెట్ విస్తరణ జరుగుతుంది.

→ అంతర్జాతీయ వ్యాపారం అభివృద్ధి చెంది, విదేశీ వ్యాపార లోటు తగ్గుతుంది.

→ వనరులు పూర్తిగా ఉపయోగించబడతాయి

→ మానవ వనరులు అభివృద్ధి చెందుతాయి

→ పరిశ్రమలన్నీ పరస్పర ఆధారాలు - అన్నింటినీ ఒకేసారి అభివృద్ధి చేస్తే ముడి సరుకుల కొరత ఉండదు.

**సంతులిత వృద్ధి సిద్ధాంతం - విమర్శ :-**

→ **అల్ప అభివృద్ధి దేశాలకు అనువైనది కాదు :-** ఈ దేశాలలో ఆర్థికాభివృద్ధికి కావలసిన వనరులు, మానవ నైపుణ్యాలు, ఉద్యమదారులు, మూలధనం మొదలైనవి కొరతగా ఉంటాయి. కనుక వర్తింప జేయలేము.

→ **ఉత్పత్తి వ్యయాలు పెరుగుదల :-** అన్ని రంగాలలోనూ ఒకే సారి పెట్టుబడి పెట్టడం వలన పోటీ ఏర్పడి ఉత్పత్తి వ్యయాలు పెరగవచ్చు.

పెరిగే ప్రతిఫలాలు రాకపోవచ్చు:- వివిధ రంగాలలో ఒకేసారి పెట్టుబడి పెట్టడం వలన వనరుల పదార్థాల కొరత ఏర్పడి ఉత్పత్తి వ్యయాలు పెరగవచ్చు. దీనివలన క్షీణ ప్రతిఫలాలు రావచ్చు.

ద్రవ్యోల్బణం:- ఉత్పత్తి వ్యయాల పెరుగుదల వలన ధరలు పెరిగి ద్రవ్యోల్బణం ఏర్పడవచ్చు.

ప్రణాళికల ఆవశ్యకతను తెలుపలేదు:- అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఇటువంటి కార్యక్రమాన్ని అమలు పరచాలంటే ఆర్థిక ప్రణాళిక, ప్రభుత్వ జోక్యం అవసరమవుతాయి. ఈ విషయాన్ని నర్క్స్ పరిగణించలేదు.

సంతులిత వ్యూహం అభివృద్ధి చెందిన దేశాలకు చెందినది:- అభివృద్ధి చెందిన దేశాలలో సమిష్టి డిమాండ్ కొరత వలన సంభవించే ఆర్థిక మాంద్యాన్ని నివారించుటకు సంతులిత వృద్ధి వ్యూహం తోడ్పడుతుంది. వనరుల కొరత ఉండే అభివృద్ధి చెందుతున్న దేశాలకు అనుసరణీయం కాదు.

ఈ విధంగా సంతులిత వృద్ధి సిద్ధాంతం అభివృద్ధి చెందుతున్న దేశాలకు వర్తింపచేయలేమని పలువురు ఆర్థికవేత్తల అభిప్రాయం. సింగర్ అనే ఆర్థికవేత్త ప్రకారం సంతులిత వృద్ధి సిద్ధాంతం స్థిర వృద్ధిని సాధించిన తరువాత వర్తింపచేయవలసిన సిద్ధాంతమే కాని అభివృద్ధి ప్రారంభ దశలో ఆర్థిక వ్యవస్థ సమస్యలు పరిష్కరించుటకు ఉపయోగపడదు.

③ అసంతులిత వృద్ధి సిద్ధాంతాన్ని విమర్శనాత్మకంగా వివరించండి?

Ⓐ అసంతులిత వృద్ధి సిద్ధాంతాన్ని హర్ష్‌మన్, స్ట్రీటెన్, సింగర్, కిండల్‌బర్గర్ మొదలైన ఆర్థికవేత్తలు ప్రతిపాదించారు. ఈ సిద్ధాంతానికి హర్ష్‌మన్ సమగ్రమైన వివరణ ఇచ్చిన కారణంగా హర్ష్‌మన్ సిద్ధాంతంగా చెప్తారు.

ఈ సిద్ధాంతం ప్రకారం "ప్రారంభంలో కొన్ని ఎంపిక చేసిన రంగాలలో పెట్టుబడి పెట్టవలెను". దీని ద్వారా జరిగిన వృద్ధి నూతన పెట్టుబడి అవకాశాలను కల్పించి ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది. అయితే ఆర్థిక వ్యవస్థలో అసంతులితను సృష్టించాలి.

45 అసంతులిత వృద్ధి:- ఆచార్య. హర్ష్మన్ ప్రకారం రెండు రకాల కార్యకలాపాల ద్వారా అసంతులితను సృష్టించవచ్చు.


1) సాంఘిక వ్యవస్థా మూలధనం :- విద్య, ఆరోగ్యం, రవాణా, సమాచారం, శక్తి, నీరు, విద్యుచ్ఛక్తి, నీటిపారుదల మొదలైన వాటిని సాంఘిక వ్యవస్థా మూలధనంగా చెప్తారు. ఇవి లేకుండా ఉత్పత్తి కార్యకలాపం వృద్ధి చెందదు. వీటి అభివృద్ధి ప్రత్యక్ష ఉత్పత్తి కార్యకలాపాలలో, ప్రైవేటు పెట్టుబడిని ప్రోత్సహిస్తుంది. కనుక SOC ద్వారా అసంతులిత కల్పిస్తే DPA లో పెట్టుబడులు పెరుగుతాయి. DPA అభివృద్ధికి SOC అభివృద్ధి తప్పనిసరి అవసరం.

2) ప్రత్యక్ష ఉత్పాదక కార్యకలాపాలు:- ముందుగా ప్రత్యక్ష ఉత్పాదక కార్యకలాపాలలో అభివృద్ధి వలన SOC కి డిమాండు పెరుగుతుంది. దీని ద్వారా SOC లో కూడా పెట్టుబడులు పెరుగుతాయి.

-> SOC ద్వారా వృద్ధి ప్రక్రియ - SOC లో అధిక ఉత్పాదక శక్తి కల్పించటం ద్వారా వృద్ధి మార్గము.

-> DPA ద్వారా వృద్ధి ప్రక్రియ - SOC కొరతల ద్వారా వృద్ధి మార్గము అని హర్ష్మన్ పేర్కొన్నారు.

ఈ విషయాన్ని క్రింది రేఖాపటం ద్వారా వివరించవచ్చు.



హిర్ష్‌మన్ ఒత్తిడి

→ SOC లో మొదట ప్రారంభించిన పెట్టుబడుల ఆర్థిక వ్యవస్థ AA'BB''C మార్గంలో వృద్ధి చెందుతుంది. SOC, AA' కు పెరిగినప్పుడు అందులో ఏర్పడిన ఉత్పాదకత శక్తిని ఉపయోగించుకొనుటకు DPA రంగం B బిందువుకు పెరుగుతుంది.

→ DPA లో మొదట ప్రారంభించిన పెట్టుబడుల ఆర్థికాభివృద్ధి AB' B'C' మార్గంలో వృద్ధి జరుగుతుంది. DPA రంగం AB' కు పెరిగినప్పుడు దాని ఒత్తిడి ఫలితంగా SOC రంగం B' బిందువుకు చేరుతుంది. అలాగే DPA రంగం B'C' కు పెరిగినప్పుడు SOC రంగం C బిందువుకు పెరుగుతుంది.

అయితే హర్షమన్ అభిప్రాయంలో SOC ద్వారా వృద్ధి మార్గం ఆటంకాలు లేకుండా జరుగుతుంది. DPA ద్వారా వృద్ధి క్రమంలో కొన్ని ఇబ్బందులు ఏర్పడవచ్చు.

పెట్టుబడుల ఎంపిక :- ఆర్థిక వ్యవస్థలో అసమతౌల్యాన్ని సృష్టించుటకు ఎటువంటి పెట్టుబడులను ఎంపిక చేయాలో హర్షమన్ కొన్ని ప్రతిపాదనలు చేశారు. అవి

1) అనుబంధ ఫలితాలు :- ఏ పరిశ్రమకైతే ముందు మరియు వెనుక అనుబంధాలు అధికంగా ఉంటాయో ఆ పరిశ్రమలను ఎంపిక చేసుకోవాలి.

2) తుది పరిశ్రమలను ముందు నెలకొల్పుట :- ముందుగా వినియోగ పరిశ్రమలను అభివృద్ధి చేసుకుని తర్వాత క్రమంగా క్రమంగా యంత్రాలు వంటి ఉత్పాదక వస్తు పరిశ్రమలను అభివృద్ధి పరచుకోవచ్చు.

అసంతులిత వృద్ధి సిద్ధాంతం - లాభాలు

→ కొన్ని రంగాలకే పరిమితమైనందున పెట్టుబడి నిర్ణయాలు తీసుకోవడం సులభం.
→ వనరుల కొరతను ఎదుర్కోడానికి వీలుగా ఉంటుంది.
→ కొరతలు నవకల్పనలను ప్రోత్సహిస్తాయి.
→ అసంతులిత వృద్ధి ద్వారా అభివృద్ధికి ఉన్న అడ్డంకులు తెలుస్తాయి. వాటిని క్రమేపి తొలగించవచ్చు

47) → కొన్ని పరిశ్రమలు అభివృద్ధి చెందితే వాటి అనుబంధాలు అభివృద్ధి చెందటమే జరుగుతుంది.

→ వెనుకబడిన దేశాలకు అనుసరణీయంగా ఉంది.

అసంతులిత వృద్ధి సిద్ధాంతం - లోపాలు

→ కొరతలు - మిగులు ఏర్పడటం వలన ద్రవ్యోల్బణం, ఆర్థిక మాంద్యం ఏర్పడవచ్చు.

→ అసంతులితను. ఎప్పుడు, ఎక్కడ, ఎంత సృష్టించాలి అనేది స్పష్టత లే

→ స్వేచ్ఛ తలో ఉన్న ఆర్థిక వ్యవస్థను కొద్ది పెట్టుబడులతో అభివృద్ధి మార్గంలో పెట్టలేము.

→ SOC మరియు DPA లను ఖచ్చితంగా విడదీయలేము.

→ వెనుకబడిన దేశాలలో ఆర్థికాభివృద్ధి పెట్టుబడి నిర్ణయాలపైనే గాక పరిపాలన, నిర్వహణ మొ॥ విషయాలపై ఆధారపడి ఉంటుంది.

కొన్ని లోపాలున్నప్పటికీ అసంతులిత వృద్ధి సిద్ధాంతం వెనుకబడిన దేశాలకు ఒక వాస్తవికతతో కూడిన వ్యూహంగా భావించబడుతుంది.

(4) బిగ్‌పుష్ సిద్ధాంతాన్ని విమర్శనాత్మకంగా వివరించండి?

(A) బిగ్‌పుష్ సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన ఆర్థిక వేత్త 'రోసెన్ స్టీన్ రోడాన్' అభివృద్ధి తక్కువగా ఉన్న దేశాలలో అభివృద్ధికి ఉన్న అవరోధాలను అధిగమించి వృద్ధి మార్గంలో పెట్టాలంటే భారీ పెట్టుబడులతో కూడిన ప్రణాళిక అవసరమని రోడాన్ అభిప్రాయము. ఆర్థిక వ్యవస్థను భారీ పెట్టుబడి తో బలంగా ముందుకు తోయవలెనని రోడాన్ భావించారు.

భారీ పెట్టుబడి వలన వ్యవస్థలో అవిభాజ్యతలు మరియు బహిర్గత ఆదాలు లభిస్తాయి. ఆర్థికాభివృద్ధికి ఇది అవసరము. రోడాన్ మూడు రకాల అవిభాజ్యతలను పేర్కొన్నారు. అవి

(1) ఉత్పత్తి ఫలంలో అవిభాజ్యతలు - సాంఘిక వ్యవస్థ మూలధనం :- శక్తి, రవాణా, సమాచారం మొ॥వి ఆర్థికాభివృద్ధికి అవసరమైన మౌలిక పరిశ్రమలు.

వీటిని సాంఘిక వ్యవస్థా మూలధనం అంటారు. వెనుకబడిన దేశాలలో ఇవి కొరతగా ఉంటాయి. వీటిని దిగుమతి చేసుకోలేము. కనుక ప్రారంభంలో వీటిని అభివృద్ధి చేయాలి. వీటికి భారీ పెట్టుబడి అవసరము. వీటిని అభివృద్ధి చేయడం ద్వారా ఆర్థిక వ్యవస్థ ఉత్పాదక శక్తి పెరుగుతుంది. తద్వారా వస్తూత్పత్తి పెరుగుతుంది. రోడాన్ అభిప్రాయములో అల్పాభివృద్ధి దేశాలు తమ మొత్తం పెట్టుబడిలో సుమారుగా 30 నుండి 40% వరకు వీటిలో పెట్టుబడి పెట్టాలి.

2) డిమాండ్ అవిభాజ్యతలు:- కొన్ని పరిశ్రమలను అభివృద్ధి చేస్తే దాని ద్వారా ఉత్పత్తైన ఆదాయంతో సరిపడా డిమాండ్ సృష్టించబడదు. అంటే మార్కెట్ విస్తరణ జరగదు. అలా కాకుండా పరస్పరం సహకరించుకునే పరిశ్రమలను ఒకేసారి ప్రారంభిస్తే ప్రజల ఆదాయం పెరిగి మార్కెట్ విస్తృతి పెరుగుతుంది. వివిధ పరిశ్రమలను ఒకేసారి నెలకొల్పాలంటే భారీ పెట్టుబడి కావాలి.

ఉదా:- 100 మంది శ్రామికులతో ఒక వస్త్ర పరిశ్రమ నెలకొల్పితే దాని ద్వారా ఉత్పత్తి అయిన ఆదాయమంతా శ్రామికులు వస్త్రాలపై ఖర్చు పెట్టరు. కనుక సప్లైకు తగిన డిమాండ్ ఉండదు. అలాగాక అన్ని పరిశ్రమలను ఒకేసారి నెలకొల్పితే ప్రజలలో పెరిగిన ఆదాయం వస్త్రాలకు కూడా డిమాండ్ పెరిగేలా చేస్తుంది.

3) పొదుపు అవిభాజ్యతలు:- అల్పాభివృద్ధి దేశాలలో పొదుపు తక్కువగా ఉంటుంది. వివిధ రంగాలలో పెట్టుబడుల ద్వారా ప్రజల ఆదాయాలు పెరిగి పొదుపు పెరుగుతుంది. మూలధన సంచయనం జరుగుతుంది.

ఈ విధంగా సాంఘిక వ్యవస్థా మూలధనం, వివిధ పరిశ్రమలలో పెట్టుబడి ద్వారా ఆర్థికాభివృద్ధి వాతావరణం ఏర్పడుతుంది.

4) మానసిక అవిభాజ్యతలు:- భారీ పెట్టుబడుల వలన ఏర్పడిన ఆర్థికాభివృద్ధి వాతావరణం అల్పాభివృద్ధి దేశాలలో నెలకొన్న పేద అభివృద్ధిని ఆటంక పరిచే మానసిక అంశాలను కూడా మారుస్తుంది. పెట్టుబడి ఆసక్తిని కల్పిస్తుంది.

4) బిగ్ పుష్ సిద్ధాంతం – విమర్శనాత్మక పరిశీలన

→ అంతర్జాతీయ వాణిజ్యాన్ని విస్మరించారు

→ వ్యవసాయ రంగంలో పెట్టుబడిని విస్మరించారు.

→ సాంఘిక వ్యవస్థ మూలధనంలో పెట్టుబడులు ఎక్కువ ఫలన కాలము కలదు. వాటిలో పెట్టుబడి ఆదాయాలను పెంచుతుంది. కానీ వినియోగ వస్తువుల కొరత వలన ద్రవ్యోల్బణం ఏర్పడవచ్చు.

→ భారీ పెట్టుబడులకు ప్రభుత్వ ప్రోత్సాహం కావాలి. కానీ అల్పాభివృద్ధి దేశాలలో ప్రభుత్వానికి భారం కావచ్చు.

(5) ఆర్థికాభివృద్ధిలో అవస్థాపన పాత్రను వివరించుము?

(A) ఉత్పత్తి కార్యకలాపాలు జరగడానికి అవస్థాపనా సౌకర్యాలు చాలా అవసరం. అవస్థాపనా సౌకర్యాలను రెండు రకాలుగా విభజిస్తారు.

ఆర్థిక అవస్థాపన

- రవాణా సౌకర్యాలు
- → సమాచార సదుపాయాలు
- → బ్యాంకింగ్.
- → బీమా
- → శక్తి
- → నీటి పారుదల
- → స్టోరేజ్ సదుపాయాలు మొదలైనవి

సాంఘిక అవస్థాపన

- → విద్యా సౌకర్యాలు
- → వైద్య సదుపాయాలు.

ఆర్థికాభివృద్ధిలో అవస్థాపన పాత్ర :-

→ అవస్థాపనా సదుపాయాలు అభివృద్ధి ద్వారా ఆర్థిక వ్యవస్థ యొక్క ఉత్పాదక సామర్థ్యం పెరుగుతుంది.

→ ఉపాధి అవకాశాలు సృష్టించబడతాయి.

→ వ్యవసాయ రంగంలో ఆధునికత పెరిగి వ్యవసాయ రంగ అభివృద్ధి జరుగుతుంది.

→ పరిశ్రమల స్థాపనకు, అభివృద్ధికి అవస్థాపన తప్పనిసరి.

→ బ్యాంకింగ్ సదుపాయాలు పొదుపులను సమీకరించి పెట్టుబడులను సమకూరుస్తాయి.

→ రవాణా, సమాచారం వంటి అవస్థాపనల అభివృద్ధి ద్వారా దేశంలో మానవ వనరుల నాణ్యత పెరుగుతుంది. విదేశీ వ్యాపార అభివృద్ధి సాధ్యమవుతుంది.

→ విద్య, ఆరోగ్యం వంటి సాంఘిక అవస్థాపన ద్వారా దేశంలో మానవ వనరుల నాణ్యత పెరుగుతుంది.

→ అవస్థాపనల అభివృద్ధి దేశంలోని ప్రైవేటు పెట్టుబడులను మరియు విదేశీ పెట్టుబడులను ప్రోత్సహిస్తుంది.

→ స్టోరేజ్, రవాణా వంటి సౌకర్యాలు ఉత్పత్తులకు స్థల మరియు కాల ప్రయోజనాన్ని కల్పించుట ద్వారా మార్కెట్ విస్తరణకు తోడ్పడుతాయి.

ఈ విధంగా దేశ ఆర్థికాభివృద్ధిలో అవస్థాపనకు ప్రధానమైన పాత్ర ఉంది.

---

Module-V

(1) ఆర్థికాభివృద్ధిలో ప్రభుత్వం యొక్క పాత్రను తెలపండి?

(A) అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆర్థికాభివృద్ధి ప్రక్రియలో ప్రభుత్వానికి ప్రధాన పాత్ర ఉంటుంది. ప్రత్యక్షంగా ఉత్పత్తి కార్యకలాపాలలో పాల్గొనడమే కాకుండా ఆర్థిక వ్యవస్థ యొక్క ఉత్పాదక శక్తిని పెంచే అవస్థాపనను అభివృద్ధి చేయడంలోనూ, ద్రవ్య మరియు కోశ విధానాల ద్వారా ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని కల్పించుటలోనూ, వస్తు, సేవల పంపిణీని క్రమబద్ధం చేయడంలోను మరియు ప్రజా సంక్షేమాన్ని పెంచడంలోనూ ప్రభుత్వం ప్రధాన పాత్రను పోషిస్తుంది.

ఆర్థికాభివృద్ధిలో ప్రభుత్వ పాత్రను క్రింది అంశాల ద్వారా వివరించవచ్చు

→ సంస్థాగత మార్పులు:- వ్యవసాయ రంగ ఆధునికీకరణ, పారిశ్రామికీకరణ, కార్మికులను సంఘటితం చేయడం, సామాజిక భద్రతా చర్యలు మొదలైన మార్పులు ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తాయి. వీటి ద్వారా ఉత్పత్తి పెరగడం, మార్కెట్ విస్తరణ, కార్మికుల ఉత్పాదక శక్తి పెరగడం మొదలైనవి జరిగి ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుంది.

→ సామాజిక మరియు ఆర్థిక అవస్థాపనలు:- విద్య, వైద్య సౌకర్యాలు, రవాణా సమాచారం, నీటిపారుదల, విద్యుచ్ఛక్తి మొదలైనవి అభివృద్ధి చెందడం ద్వారా ఆర్థిక వ్యవస్థ ఉత్పాదక శక్తి పెరుగుతుంది. సాధారణంగా అవస్థాపన పరిశ్రమలు అధిక ఫలసాయం కలిగి మరియు తక్కువ లాభదాయకంగా ఉంటాయి. మరియు అధిక మొత్తంలో పెట్టుబడులు అవసరం కనుక వీటి అభివృద్ధికి ప్రైవేటు రంగం ముందుకు రాదు. కనుక ప్రభుత్వమే వీటిని అభివృద్ధి చేయవలసి ఉంటుంది. వీటి అభివృద్ధి ద్వారా ప్రైవేటు పెట్టుబడులకు ప్రోత్సాహాన్ని అందించుటలో ప్రభుత్వం ప్రధాన పాత్ర పోషిస్తుంది

జనాభా నియంత్రణ:- అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆర్థికాభివృద్ధికి ఒక ప్రధానమైన అవరోధం అధిక జనాభా. జనాభా నియంత్రణకు అడ్డంకులు

తొలగించడం, వివాహ వయస్సును పెంచడం, కుటుంబ నియంత్రణ విధానాలను అమలు చేయడం ద్వారా ప్రభుత్వం జనాభా నియంత్రణలో ప్రధాన పాత్ర పోషిస్తుంది.

→ **పెట్టుబడి రేటును పెంచడం**:- అభివృద్ధి చెందుతున్న దేశాలలో అభివృద్ధి సరిపడినంత పొదుపు, పెట్టుబడులు ఉండవు. కనుక వాటిని పెంచడానికి ప్రభుత్వం అవసరం

→ **వ్యవసాయ అభివృద్ధి**:- అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రజలు అధిక శాతం వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉంటారు. కనుక వ్యవసాయ అభివృద్ధి లేకుండా ఆర్థికాభివృద్ధి సాధ్యం కాదు. ప్రభుత్వం నీటిపారుదల వసతి, ఆధునిక ఉత్పాదకాలు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం, ధరల నియంత్రణకు చర్యలు చేపట్టడం, పరిశోధన మరియు అభివృద్ధి, భూసంస్కరణల అమలు మొదలైన చర్యల ద్వారా వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది.

→ **పారిశ్రామిక అభివృద్ధి**:- కీలక పరిశ్రమల స్థాపన, పరపతి సౌకర్యాల కల్పన, ఎగుమతుల ప్రోత్సాహం కోసం మరియు దిగుమతుల ప్రత్యామ్నాయీకరణ కోసం చర్యలు చేపట్టడం. ఏకస్వామ్యాలను నిరోధించే పోటీ పరిస్థితులను కల్పించడం మొదలైన చర్యల ద్వారా ప్రభుత్వం పారిశ్రామిక రంగ అభివృద్ధికి ప్రయత్నం చేస్తుంది.

→ **వనరుల వినియోగాన్ని ప్రభావితం చేయడం**:- వనరుల అల్ప వినియోగం మరియు వనరుల దుర్వినియోగం అభివృద్ధి చెందుతున్న దేశాలలో సాధారణంగా కనిపిస్తాయి. కనుక వనరులను సక్రమంగా వినియోగించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

→ **అసమానతల తొలగింపు**:- ఆర్థిక మరియు సాంఘిక అసమానతలను తొలగించడం ప్రభుత్వం యొక్క మరొక ముఖ్యమైన విధి. దీనికోసం ప్రభుత్వం పన్నుల విధానం, ధరల విధానం, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం

మెరుగైనవి చేస్తుంది

→ స్వయం సమృద్ధి :- దేశం ఆర్థికంగా ఇతర దేశాలపై ఆధారపడకుండా స్వయం సమృద్ధిగా ఉండేలా చేయడానికి ప్రభుత్వం వివిధ రంగాల అభివృద్ధికి చర్యలు చేపడుతుంది

→ ఆర్థిక స్థిరత్వాన్ని సాధించడం :- ద్రవ్యోల్బణం, ఆర్థిక మాంద్యం వంటి ఆర్థిక ఒడిదుడుకులు తలెత్తకుండా ద్రవ్య మరియు కోశ విధానాలను సమర్థవంతంగా అమలు చేసి ఆర్థిక స్థిరత్వాన్ని సాధించడంలో ప్రభుత్వం ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది.

→ విదేశీ వాణిజ్య అభివృద్ధి :- దేశ ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా ఎగుమతి, దిగుమతి విధానాలను రూపకల్పన చేయడం, విదేశీ మారక ద్రవ్య నిర్వహణ, మెరుగైన చర్యల ద్వారా విదేశీ వాణిజ్య అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది.

ఈ విధంగా ఆర్థికాభివృద్ధిలో ప్రభుత్వం ప్రధాన పాత్ర పోషిస్తుంది. ప్రభుత్వ జోక్యం లేని ఆర్థిక వ్యవస్థలను ఊహించుకోలేము.

(2) ఆర్థిక ప్రణాళికలోని రకాలను తెలపండి?

(A) "ముందుగా నిర్ణయించుకున్న ఆర్థిక లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించడానికి అనుసరించే విధానం ఆర్థిక ప్రణాళిక."

ఆర్థిక ప్రణాళికలు - రకాలు

→ మార్గ నిర్దేశక ప్రణాళిక మరియు ప్రేరణాత్మక ప్రణాళిక :-

మార్గదర్శక ప్రణాళికలో ముందుగా నిర్ణయించుకున్న ఆర్థిక లక్ష్యాల సాధనకు ఒక కేంద్ర అధికారం ప్రణాళికల రూపకల్పన, మార్గ నిర్దేశం మరియు అమలును పర్యవేక్షిస్తుంది.

ప్రేరణాత్మక ప్రణాళిక ప్రజాస్వామ్యపరమైనది. దీని ప్రకారం సంస్థలు ఉత్పత్తి, వినియోగానికి సంబంధించిన స్వేచ్ఛను కలిగి ఉంటారు. అయితే ప్రభుత్వం తన విధానాల ద్వారా ఈ స్వేచ్ఛను నియంత్రిస్తుంది.

→ సూచనాత్మక ప్రణాళిక మరియు ఆదేశాత్మక ప్రణాళిక :- సూచనాత్మక ప్రణాళికలో ప్రణాళికా లక్ష్యాలు, ప్రాధాన్యతలను సాధించుటకు ప్రైవేటురంగం నియంత్రించబడదు. ప్రైవేటురంగానికి ప్రభుత్వ పూర్తి సహాయ, సహకారాలు ఉంటాయి. వికేంద్రీకరణ ఉంటుంది. ఆదేశాత్మక ప్రణాళికలో ఆర్థిక కార్యకలాపాలు పూర్తిగా ప్రభుత్వంచే నియంత్రించబడుతాయి.

→ ఆర్థిక & విత్త ప్రణాళిక మరియు భౌతిక ప్రణాళిక :- ఆర్థిక ప్రణాళికలో వనరుల కేటాయింపు ద్రవ్య రూపంలో జరుగుతుంది. భౌతిక ప్రణాళికలో వనరుల కేటాయింపు మానవవనరులు, యంత్రాల వంటి భౌతిక వనరుల రూపంలో జరుగుతుంది.

→ నిరంతర ప్రణాళిక మరియు కాలపరిమితైన ప్రణాళిక :- నిరంతర ప్రణాళికలో దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్ణయించుకుని ప్రతి సంవత్సరం లక్ష్యాల సాధన ప్రస్తుత పరిస్థితిని పునః సమీక్షించుకుంటూ ముందుకు వెళ్తారు. ప్రణాళికకు ఖచ్చితమైన కాలం నిర్ణయించబడదు. కాలపరిమితైన ప్రణాళికలో ప్రణాళికకు నిర్ణీత కాల వ్యవధి నిర్ణయించబడుతుంది. మన దేశంలో పంచవర్ష ప్రణాళికలు దీనికి ఉదాహరణ. 1978 లో జనతా ప్రభుత్వం నిరంతర ప్రణాళికను అమలుచేసింది.

→ కేంద్రీకృత మరియు వికేంద్రీకృత ప్రణాళిక :- కేంద్రీకృత ప్రణాళికలో ప్రణాళిక రూపకల్పన మరియు అమలు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉంటుంది. వికేంద్రీకృత ప్రణాళికలో ప్రణాళికల రూపకల్పన కోసం గ్రామ స్థాయి నుండి ప్రాతినిధ్యం ఉంటుంది. భారతదేశంలో ఇప్పటివరకు అమలుచేయబడ్డ 12 పంచవర్ష ప్రణాళికలు కేంద్రీకృత ప్రణాళిక స్వభావాన్ని కలిగి ఉన్నాయనే విమర్శ ఉంది. దీనికి పరిష్కారంగానే NITI Aayog స్థాపించబడి వికేంద్రీకృత ప్రణాళిక భావనతో 15 సంవత్సరాల దీర్ఘకాలిక ఎజెండాను అమలు చేస్తున్నారు.

③ భారత దేశంలో ఆర్థిక ప్రణాళికల లక్ష్యాలను వివరించండి?

Ⓐ భారత దేశంలో స్వాతంత్ర్యానంతరం సోవియట్ యూనియన్ అనుసరిస్తున్న ప్రణాళికల నమూనాను ఆధారంగా తీసుకుని 1951 నుండి పంచవర్ష ప్రణాళికలను ప్రవేశపెట్టారు. ప్రణాళికల రూపకల్పన కోసం ప్రధాన మంత్రి అధ్యక్షతన 1950- మార్చి 15 తేదీన ప్రణాళికా సంఘాన్ని ఏర్పాటు చేశారు.

ప్రణాళికలు- ఆవశ్యకత :-

→ స్వాతంత్ర్యం పొందేనాటికి వెనుకబడిన ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయడానికి

→ నిరుద్యోగం, పేదరికం వంటి సమస్యల పరిష్కారానికి

→ ఆర్థిక, సాంఘిక అసమానతలను తగ్గించి సాంఘిక న్యాయం సాధించుటకు.

ప్రణాళికలు- లక్షణాలు :-

→ భారత ప్రణాళికలు సూచనాత్మక స్వభావం కలిగినవి.

→ భారత ప్రణాళికలు భౌతిక మరియు విత్త ప్రణాళికల సమ్మేళనం.

→ భారత ప్రణాళికలు. ఆర్థిక ప్రణాళికల కంటే సాంఘిక ప్రణాళికల స్వభావాన్ని కలిగి ఉన్నవి.

భారత ప్రణాళికలు- సాంఘిక, ఆర్థిక లక్ష్యాలు

ఆర్థిక వృద్ధి :- భారతదేశ ప్రణాళికల ప్రధానలక్ష్యం ఆర్థిక వృద్ధిని సాధించుట. స్వాతంత్ర్యానంతరం భారతదేశ ఆర్థిక వ్యవస్థ అల్పాభివృద్ధిలో ఉంది. నిత్యావసరాల కొరకు దిగుమతులపై ఆధారపడవలసి ఉంది. క్రమేణా వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధి ద్వారా వృద్ధి రేటును వేగవంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రస్తుతం ప్రపంచంలో అతివేగంగా వృద్ధిని సాధిస్తున్న దేశాలలో భారతదేశం ఒకటి.

→ **స్వావలంబన**:- స్వాతంత్ర్యం వచ్చేనాటికి మన దేశం ఆహార ధాన్యాలను కూడా దిగుమతి చేసుకునే పరిస్థితులో ఉంది. దీనితో పాటు యంత్రాలు, యంత్ర పరికరాలు, ఇంజనీరింగ వస్తువుల వంటి వాటిని దిగుమతి చేసుకోవాలి వచ్చేంది. ఎగుమతులు ప్రధానంగా ప్రాథమిక రంగానికి సంబంధించిన ఉత్పత్తులు ఉండేవి. దీనివలన విదేశ వ్యాపార చెల్లింపులలో ప్రతికూలత ఉండేది. ఈ కారణాల వలన స్వావలంబనను ఒక ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నాము. ప్రస్తుతం పూర్తిగా స్వావలంబనను సాధించలేక పోయినా ఆధారపడే అవసరం చాలావరకు తగ్గింది.

→ **నిరుద్యోగ నిర్మూలన**:- పేదరిక నిర్మూలనకు నిరుద్యోగ నిర్మూలన మంచి పరిష్కారము. కనుక ప్రతి ప్రణాళికలోనూ ఉపాధి అవకాశాలను పెంచాలని లక్ష్యముగా పెట్టుకున్నాము కాని ఉత్పత్తి విధానాలు మూలధన సాంద్రితంగా ఉండటం వలన పెరుగుతున్న శ్రామిక శక్తికి సరిపడే ఉపాధి అవకాశాలు సృష్టించబడటం లేదు. అందుచేతనే మనదేశంలో వృద్ధిని ఉపాధి రహిత వృద్ధిగా వర్ణిస్తున్నారు.

→ **ఆదాయ అసమానతలు తగ్గింపు**:- దీనిని ప్రత్యేక లక్ష్యంగా తీసుకోనప్పటికీ వృద్ధి పెరిగితే అసమానతలు తగ్గిపోతాయని భావించారు. కాని అసమానతలు తగ్గకపోగా అధికమవుతున్నాయి. కనుక సంపద సృష్టితో పాటు సంపద పంపిణీ పై దృష్టి పెట్టాలని భావిస్తున్నారు. ఇటీవల కాలంలో సమ్మిళిత వృద్ధి, సుస్థిర వృద్ధి భావనలు ఈ విషయాన్ని తెలుపుతున్నాయి.

→ **పేదరిక నిర్మూలన**:- పేదరిక నిర్మూలన భారతదేశ పంచవర్ష ప్రణాళికల ఒక ప్రధాన ఆర్థిక మరియు సాంఘిక లక్ష్యము. భారతప్రభుత్వం పేదరిక నిర్మూలనకు చాలా పథకాలను అమలుచేస్తున్నది. వృద్ధి మరియు ఈ సంక్షేమ పథకాల ఫలితంగా జనాభాలో సగానికి పైగా ఉన్న పేదరిక శాతాన్ని ప్రస్తుతం 20% నికి తగ్గించగలిగాము.

→ **ఆధునికీకరణ**:- వ్యవస్థలో సంస్థాగత మరియు నిర్మాణాత్మక మార్పులను ఆధునికీకరణగా చెప్పవచ్చు. ఆధునికీకరణ వృద్ధి కారణంగా పనిచేస్తుంది. కనుక దీనిని ఒక లక్ష్యంగా పెట్టుకున్నాము.

→ సమ్మిళిత మరియు సుస్థిర వృద్ధి :- వృద్ధిలో ప్రజలందరినీ భాగస్వాములు చేసే వృద్ధి సమ్మిళిత వృద్ధి. ఆర్థిక, సామాజిక మరియు పర్యావరణ అంశాల కలయిక సుస్థిర వృద్ధి. 11 మరియు 12 పంచవర్ష ప్రణాళికలలో ఆర్థికాభివృద్ధితో పాటు సమ్మిళిత మరియు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను పెట్టుకున్నాయి.

(4) నీతి ఆయోగ్ అనగానేమి? లక్ష్యాలు మరియు విధులను తెలపండి?

(A) ప్రణాళికా సంఘం స్థానంలో జనవరి-1-2015 తేదీన నీతి ఆయోగ్ (NITI Aayog - National Institution for Transforming India) స్థాపించబడింది.

నీతి ఆయోగ్ స్థాపనకు కారణాలు

→ ప్రణాళికల రూపకల్పనలో రాష్ట్రాలకు భాగస్వామ్యం పెంచడానికి.

→ ప్రణాళికల వికేంద్రీకరణకు.

→ సహకార సమాఖ్యకు ప్రాధాన్యతను ఇవ్వడానికి.

నీతి ఆయోగ్ లక్ష్యాలు :-

→ ఆర్థిక విధానాల రూపకల్పనలో రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం ఎక్కువగా ఉండేలా చేయడం.

→ ప్రణాళికా సంఘం అనుసరించిన పై నుండి క్రిందికి పద్ధతికి భిన్నంగా క్రింది నుండి పైకి పద్ధతిని అనుసరించడం.

→ దేశాన్ని సహకార సమాఖ్య వ్యవస్థగా మార్చడం.

నీతి ఆయోగ్ విధులు :-

→ జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా విధానాలను రూపకల్పన చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు పాల్గొనేలా చేయడం

→ బలమైన రాష్ట్రాలతో సహకార సమాఖ్య వ్యవస్థను రూపొందించడం.

→ సమర్థవంతంగా గ్రామ స్థాయి ప్రణాళికలను తయారుచేసి వాటిని పై స్థాయి ప్రణాళికలలో సంఘటితం చేయడం.

→ ఆర్థిక విధానాల వ్యవహార రూపకల్పనలో దేశ భద్రత అంశాలకు ప్రాధాన్యం నివ్వడం.

→ ఆర్థికాభివృద్ధి ఫలితాల ప్రయోజనాలను పొందలేని వర్గాల వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించి సమ్మిళిత వృద్ధి సాధనకు కృషి చేయడం.

→ దీర్ఘకాలిక విధానాలను రూపొందించి వాటి అమలును పర్యవేక్షిస్తూ కాలానుగుణంగా తగిన మార్పులు చేస్తూ విధానాల సామర్థ్యాన్ని పెంచడం.

→ జాతీయ, అంతర్జాతీయ నిపుణులు మరియు విద్య, పరిశోధన రంగాలలో నిపుణుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం.

→ అనుభవజ్ఞులు, నిపుణుల సహకారంతో దేశంలో వ్యవస్థాపక నైపుణ్యాన్ని, నవకల్పనలను పెంపొందించడం.

→ అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి అంతర రంగాల మరియు అంతర శాఖల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం.

→ సుస్థిర మరియు సమ్మిళిత వృద్ధికి ఉపకరించే విధానాలను సూచించడానికి State of Art Resource Centre ను నిర్వహించడం.

→ అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలుచేయడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంపై ప్రత్యేక శ్రద్ధ వహించడం.

## నీతి ఆయోగ నిర్మాణం :-

నీతి ఆయోగ అధ్యక్షులుగా ప్రధానమంత్రి వ్యవహరిస్తారు. ప్రధానమంత్రిచే ఉపాధ్యక్షులు నియమించబడతారు. ప్రస్తుతం 'రాజీవ్ కుమార్' నిర్వహణలో గవర్నింగ్ కౌన్సిల్ ప్రధాన విభాగం. ఈ కౌన్సిల్‌లో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు సభ్యులుగా ఉంటారు. ఒక ప్రధాన కార్యదర్శి ఉంటారు. వీరితో పాటు శాశ్వత సభ్యులు, తాత్కాలిక సభ్యులు, రీజనల్ కౌన్సిల్, సలహాదారులు మరియు ప్రత్యేక ఆహ్వానితులు నిరంతరం భాగంగా ఉంటారు.

(5) నీతి ఆయోగ మరియు ప్రణాళికా సంఘం మధ్య గల వ్యత్యాసాలు రాయండి?

(A) మార్చి, 15, 1950 తేదీన భారత ఆర్థిక ప్రణాళికల రూపకల్పన కొరకు ప్రణాళికా సంఘం ఏర్పాటు చేయబడింది. దీని స్థానంలో జనవరి-1-2015 తేదీన నీతి ఆయోగ స్థాపించబడింది.

| నీతి ఆయోగ్ | ప్రణాళికా సంఘం |
|---|---|
| → నీతి ఆయోగ్ ఒక ఆలోచనల భాండాగారం. తన విధానాలను అమలుపరచమని రాష్ట్రాలను అడిగే అధికారం లేదు. | → ప్రణాళికా సంఘం అనుమతించిన విధానాలను అమలు చేయమని రాష్ట్రాలను ఒత్తిడి చేసే అధికారం ఉంది. |
| 2) నిధులను కేటాయించే అధికారం నీతి ఆయోగ్ కి లేదు. ఈ అధికారం విత్త మంత్రికి ఇవ్వబడింది. | 2) ప్రభుత్వాలకు, మంత్రులకు నిధులను కేటాయించే అధికారాన్ని కలిగి ఉంది. |
| 3) విధాన రూపకల్పనలో రాష్ట్ర ప్రభుత్వాలు కీలక పాత్ర పోషిస్తాయి. | 3) ప్రణాళికా సంఘంలో రాష్ట్రాల పాత్ర పరిమితం. జాతీయాభివృద్ధి మండలి ప్రణాళికా సమావేశాలకు మాత్రమే పరిమితం. |
| 4) కాలానుగుణంగా అవసరాన్ని బట్టి తాత్కాలిక సభ్యులను నియమించవచ్చు | 4) ప్రణాళికా సంఘంలో తాత్కాలిక సభ్యులను నియమించుకునే అవకాశం లేదు. |
| 5) విధానాలను రూపొందించేటప్పుడు నిధులు కేటాయించేటప్పుడు రాష్ట్రాలను సంప్రదించి తుది విధానాన్ని రూపొందిస్తుంది. | 5) ప్రణాళికా సంఘం విధానాలను రూపొందించిన తరువాత నిధుల కేటాయింపుకు రాష్ట్రాలను సంప్రదిస్తుంది. |
| 6) క్రింది నుండి పైకి పద్ధతిని అనుసరిస్తుంది. (Bottom up approach) | 6) పై నుండి క్రిందికి పద్ధతిని అనుసరిస్తుంది. (TOP DOWN APPROACH). |

⑥ అంతర్జాతీయ ద్రవ్యనిధి లక్ష్యాలను మరియు విధులను తెలుపుము?

A. 1930 దశాబ్దంలో సంభవించిన ఆర్థిక మాంద్యం, రెండవ ప్రపంచ యుద్ధ పరిస్థితులు అంతర్జాతీయ వ్యాపారాన్ని క్షీణింపచేశాయి. అంతర్జాతీయ ద్రవ్యలోటు సమస్య నివారణకు, అంతర్జాతీయ వ్యాపారాన్ని ప్రోత్సహించడానికి ప్రత్యేక సంస్థలు అవసరం అని భావించిన ప్రపంచ దేశాలు 1944 లో Bretton woods ప్రాంతంలో సమావేశమయ్యాయి.

ఈ సమావేశంలో అంతర్జాతీయ ద్రవ్య సహకారాన్ని పెంపొందించడానికు అంతర్జాతీయ ద్రవ్యనిధి (IMF), ప్రపంచ యుద్ధం వలన బలహీన పడిన ఆర్థిక వ్యవస్థల పునర్నిర్మాణానికి అంతర్జాతీయ పునర్నిర్మాణ మరియు అభివృద్ధి బ్యాంకు (International Bank for Reconstruction and Develop-ment - IBRD) ను స్థాపించడం జరిగింది. ఈ రెండు సంస్థలను (IMF & IBRD) బ్రెటన్ వుడ్స్ కవలలు గా పిలుస్తారు.

IMF 1945 డిసెంబర్-27 న వాషింగ్టన్ ప్రధాన కార్యాలయంగా ప్రారంభమైంది, 1947 నుండి పనిచేస్తున్నది. 2020 నాటికి IMF సభ్యదేశాల సంఖ్య 190. ప్రతి సభ్యదేశం ఒక గవర్నర్‌ను తమ ప్రతినిధిగా IMF కు నియమిస్తుంది. ఈ గవర్నర్ లతో 21 మంది సభ్యులతో Board of Governance ఏర్పడుతుంది. ఇది IMF ను నిర్వహిస్తుంది.

IMF లక్ష్యాలు :-

→ అంతర్జాతీయ ద్రవ్య సహకారాన్ని పెంపొందించడం
→ విదేశీ వ్యాపార చెల్లింపులలోని అసమతౌల్యాన్ని సరిదిద్దడానికి సహకార మందించడం.
→ మారకపు రేటు స్థిరత్వాన్ని సాధించడానికి సహకరించడం.
→ అంతర్జాతీయ వ్యాపార సమతౌల్యానికి సహకరించడం.
→ సభ్యదేశాలు పోటీపడి మారకపు రేటును తగ్గించకుండా చూడటం.

→ సభ్యదేశాల మధ్య విదేశీ మారక ద్రవ్య నియంత్రణను లేకుండా చేయడం

* <u>IMF విధులు</u> :-

→ సభ్యదేశాల విదేశీ వ్యాపార చెల్లింపులలో ఎదురయ్యే స్వల్పకాలిక అసమతౌల్యాలను సరిచేయడకు స్వల్పకాలిక ఋణాలను అందిస్తుంది.

→ సభ్యదేశాల విదేశీ వ్యాపార చెల్లింపుల విషయంలో సక్రమవర్తన ఉండేలా చూస్తుంది. వ్యాపార సంకోచం మరియు వ్యాపార నియంత్రణ లేకుండా ఉండేలా చూస్తుంది.

→ IMF నిబంధనలు సభ్యదేశాలన్నీ పాటించేలా పర్యవేక్షిస్తుంది. IMF అనుమతి లేకుండా సభ్యదేశాలు బయటకు మారకపు ధరలను అమలు చేయకూడదు.

→ వివిధ ఆర్థిక మరియు ద్రవ్య విషయాలపై సభ్యదేశాలకు సలహా ఇవ్వడం IMF విధి.

→ వివిధ కరెన్సీల డిమాండ్ సప్లైల మధ్య సమతౌల్యాన్ని సాధించడం, సరఫరా దానికి డిమాండ్ ఉన్న కరెన్సీని కొరత కరెన్సీగా ప్రకటించడం, దేశం నుండి రుణం తీసుకోవడం లేదా బంగారం మార్పిడితో అదే కరెన్సీని కొనుగోలు చేయడం చేస్తుంది.

→ సభ్యదేశాలకు సాంకేతిక సహాయాన్ని అందిస్తుంది.

④ ప్రపంచబ్యాంకు లేదా అంతర్జాతీయ పునర్నిర్మాణ మరియు అభివృద్ధి బ్యాంకు (IBRD) లక్ష్యాలు మరియు విధులను వివరించండి?

(A) 1944 లో జరిగిన బ్రెటన్ ఉడ్స్ ఒప్పందం ద్వారా 1945 సంవత్సరంలో ప్రపంచబ్యాంకు స్థాపించబడింది.

రెండవ ప్రపంచ యుద్ధం కారణంగా నాశనమైన దేశాల పునర్నిర్మాణం కోసం ఈ సంస్థ స్థాపించబడింది. సంస్థ నిర్వహణ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ ద్వారా జరుగుతోంది. IMF లో సభ్యదేశాలన్నీ ప్రపంచ బ్యాంకు సభ్యదేశాలుగా ఉంటాయి. ప్రస్తుతం సభ్యదేశాల సంఖ్య <u>190</u>.

<u>ప్రపంచ బ్యాంకు లక్ష్యాలు</u> :-

→ ఆర్థిక పునర్నిర్మాణం మరియు అభివృద్ధి కోసం సభ్యదేశాలకు దీర్ఘకాలిక మూలధనాన్ని అందించడం.

→ విదేశీ వ్యాపార చెల్లింపుల సమతౌల్యం మరియు అంతర్జాతీయ వాణిజ్య సమతౌల్యానికి దీర్ఘకాలిక మూలధన పెట్టుబడిని ప్రోత్సహించడం

→ సభ్యదేశాల ప్రాజెక్టులకు మంజూరు చేయబడిన రుణాలకు హామీ అందించడం.

→ ఉత్పాదక కార్యకలాపాల కోసం పరిమితులపై ప్రత్యేక రంగాలను అందించడం

## ప్రపంచ బ్యాంకు విధులు

సభ్యదేశాలకు ప్రత్యక్షంగా రుణాలు అందించడంలో ప్రపంచబ్యాంకు ప్రధాన పాత్ర పోషిస్తుంది. అల్పాభివృద్ధి దేశాలకు అభివృద్ధి పనుల కోసం 5 నుండి 20 సంవత్సరాల కాల వ్యవధిలో అభివృద్ధి ప్రాజెక్టుల కోసం దీర్ఘకాలిక రుణాలను అందిస్తుంది.

→ సభ్యదేశాలకు వివిధ సాంకేతిక సేవలను అందిస్తుంది. దీనికోసం వాషింగ్టన్‌లో The Economic Development Institute మరియు staff college ను స్థాపించింది.

→ సభ్యదేశా[illegible]లో 20% వరకు రుణాలను మంజూరు చేస్తుంది.

→ సభ్య దేశాలకు [illegible] ప్రైవేటు పెట్టుబడిదారులకు బ్యాంకు తన స్వంత హామీపై రుణాలు అందిస్తుంది.

→ రుణాలు మంజూరు చేయబడిన ప్రయోజనాల కోసం ఉపయోగించబడుతున్నాయో లేదో నిర్ణయించడానికి పర్యవేక్షణ మరియు నియంత్రణ అధికారాలను కలిగి ఉంది.

→ సభ్యదేశాల ఉత్పాదక వనరుల అభివృద్ధి కోసం అంతర్జాతీయ పెట్టుబడిని ప్రోత్సహిస్తుంది. దీనిద్వారా అంతర్జాతీయ వాణిజ్యంలో దీర్ఘకాలిక సమతౌల్య వృద్ధి మరియు చెల్లింపుల శేషంలో సమతుల్యతను ప్రోత్సహిస్తుంది.